Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

## విలేకరులు కావలెను

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 202 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 16-08-2025 పేజీలు :12 వెల :2/-

# ఒక్క చుక్కా వదలం: సిఎం రేవంత్

హైదరాబాద్: కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడేది లేదని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విజయవాడలో ఎపి సిఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి గోల్కొండ కోట వేదికగా కౌంటర్ ఇచ్చారు. రెండు రాష్ట్రాల నీటి వాటాలపై వెనకడుగు వేసేది లేదంటూ సిఎం తెలిపారు. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా ఆ ఎత్తులను చిత్తు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కుట్రలను ఛేదించి రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలు సాధిస్తామన్నారు. తెలంగాణ అవసరాలు అన్నీ తీరాకే ఇతర రాష్ట్రాలకు నీరు ఇస్తామని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను దక్కించుకుని తీరుతామని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.




79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని గోల్కొండలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అంతకు ముందు అయన పోలీసు బలగాలు కవాతు నిర్వహించగా సిఎం గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, విద్యార్థులు హాజరయ్యారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన 25 మందికి సిఎం రేవంత్‌రెడ్డి పతకాలను ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు సిఎం రేవంత్ రెడ్డి కోటి రూపాయల చెక్‌ను అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలకు హాజరైన రాహుల్ సిప్లిగంజ్ సిఎం చేతుల మీదుగా ఈ నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్‌కు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాంఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

మిగితా 2లో

- ◆ రెండు రాష్ట్రాల నీటి వాటాలపై వెనకడుగు వేసేది లేదు
- ◆ ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా ఆ ఎత్తులను చిత్తు చేస్తాం
- ◆ తెలంగాణ అవసరాలన్నీ తీరాకే ఇతర రాష్ట్రాలకు నీరు
- ◆ కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను దక్కించుకొని తీరుతాం
- ◆ కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం
- ◆ ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం
- ◆ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి



# పంద్రాగస్టు స్పీచ్.. ప్రధాని మోడీ రికార్డ్

- ◆ అమెరికాను పట్టించుకోనక్కర్లేదంటూ మోదీ పరోక్ష వ్యాఖ్యలు
- ◆ చరిత్ర సృష్టించే సమయం వచ్చిందన్న ప్రధాని
- ◆ ప్రపంచ మార్కెట్ ను మనమే ఏలాలని వ్యాఖ్య
- ◆ రైతుల శ్రేయస్సుపై రాజీ పడేది లేదని స్పష్టం చేసిన మోదీ

న్యూఢిల్లీ : స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల రికార్డులలో ప్రధాని మోడీ ఇప్పుడు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ ఘనతను దాటేశారు. ఎర్రకోట నుంచి వరుసగా 12 సార్లు జాతిని ఉద్దేశించి సందేశం విన్పించారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ క్రమం తప్పనిరీతిలో 17 సార్లు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాలు చేశారు. తరువాతి స్థానంలో ఇప్పుడు మోడీ నిలిచారు. ఇందిరా గాంధీ విరామాల క్రమంలో మొత్తం మీద 16 సార్లు సందేశం వెలువరించిన రికార్డుతో ఉన్నారు. ఇక వరుసగా ఆమె 11 సార్లు మాట్లాడిన రికార్డు ఉంది. ఇది ఇప్పుడు మోడీ ప్రసంగంతో వెనుకకు పోయింది. ఎర్రకోట నుంచి ప్రసంగాల క్రమంలో లాల్ బహద్దూర్ శాస్త్రి, మొరార్జీ దేశాయ్ రెండు సార్లు, చౌదరి చరణ్‌సింగ్ ఒక్కసారి ఈ సందేశాలు వెలువరించారు. ఇందిరా గాంధీ హత్య తరువాత ప్రధాని అయిన రాజీవ్ గాంధీ ఐదుసార్లు సందేశం వెలువరించారు పివి నరసింహారావు నాలుగుసార్లు, విపి సింగ్ ఒక్కసారి, వాజ్‌పేయి ఆరుసార్లు, మన్మోహన్ సింగ్ పదిసార్లు ఎర్రకోట నుంచి ప్రధానిగా తమ సందేశాలు వెలువరించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు ఈసారి 5 వేల మంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. వీరంతా సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన వారు. అంగన్‌వాడీలు, మోడీ పథకం లక్‌పతి దీదీలలో భాగస్వాములైన మహిళలు, కొన్ని గ్రామాల సర్పంచ్‌లు ఈ ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో ఉన్నారు. ఆహ్వానితుల వరుసలో పలువురు క్రీడాకారులు, ఈ ఏడు జరిగే ఒలంపిక్స్‌కు ఎంపికైన భారతీయ ఆటగాళ్ల బృందం కూడా ఉంది. ప్రత్యేక తరహా వ్యవసాయ సాగు పద్ధతులు, తేనెటీగల పెంపకాలలో విశిష్టతను సాధించుకున్నవారిని,

మిగితా 2లో



# తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది.. కెటిఆర్ ఆరోపణలు

- తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది
- స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడం
- సిఎం 51 సార్లు ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేశారు

హైదరాబాద్ : రాష్ట్రంలో ఢిల్లీ కిరాయి పాలన మొదలైందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడం అని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు ఆత్మగౌరవంతోనే బతికామని, కానీ ఇప్పుడు మళ్లీ ఢిల్లీ పాలన తెలంగాణ ప్రజల నెత్తి మీద రుద్దపడిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఢిల్లీ కిరాయి పాలన మొదలైందని, ఢిల్లీ పార్టీల పెత్తనం తెలంగాణలో నడుస్తుందని మండిపడ్డారు. 51 సార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి అప్ అండ్ డౌన్ చేశారని, ప్రతి చిన్న పనికి కూడా ఢిల్లీ వైపే చూడాల్సిన దుస్థితి ఇప్పుడు తెలంగాణలో ఉందని పేర్కొన్నారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలంగాణ భవన్‌లో కెటిఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మధుసూదనాచారి, బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు,

మిగితా 2లో

జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్..

# 65కు చేరిన మృతుల



న్యూఢిల్లీ/కిస్తివార్: జమ్ముకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ ఘోర విషాదాన్ని సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ విపత్తులో మృతుల సంఖ్య 46 నుంచి 65 కి చేరింది. 100 మంది కన్నా ఎక్కువ మంది గాయపడ్డారు. దాదాపు 200 మంది గల్లంతయ్యారు. మృతుల్లో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు కూడా ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది . సంఘటన

మిగితా 2లో

# భారత్-పాక్ అణుయుద్ధం వరకు వెళ్లాయి.. ట్రంప్ మళ్లీ అదే మాట



వాషింగ్టన్ : రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్, కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా పలు సంక్షోభాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించానని మరోసారి ప్రకటించుకున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఘర్షణకు సంబంధించి మరోసారి అదే మాట మాట్లాడిన ఆయన, ఆ రెండు దేశాలు అణుయుద్ధం వరకు వెళ్లాయన్నారు. ఆ సమయంలో 67 విమానాలు నేల కూలాయాన్న ట్రంప్, రెండు దేశాల ఘర్షణను తామే పరిష్కరించినట్టు చెప్పారు. ఇలా గత ఆరు నెలల్లో ఆరు యుద్ధాలను

మిగతా 2లో

# పవర్ కోసం పాపాలు.. ఓట్ల అక్రమాలు: బిజెపిపై ఖర్గే విమర్శలు







# నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

# 'ఆపరేషన్ సింధూర్' ద్వారా నయా భారత్ అంటే ఏంటో తెలిసింది: రాజ్‌నాథ్



# ఒక్క చుక్కా వదలం: సిఎం

ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించామని ఆయన తెలిపారు. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశామన్నారు. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని సిఎం పేర్కొన్నారు. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించామని సిఎం వెల్లడించారు.రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యంపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు అందుబాటు ధరల్లో నిత్యవసరాలు అందించే ఉద్దేశంతోనే రేషన్ షాపుల ద్వారా 'సన్న బియ్యం' పంపిణీని ప్రారంభించామన్నారు. రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక అయిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ఏడాది జూలై 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామని సిఎం రేవంత్ గుర్తు చేశారు. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.'ఇందిరమ్మ రైతు భరోసా' కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడిఅన్నం పెట్టే రైతు అప్పు కోసం ఎవరి దగ్గర చెయ్యి చాచకూడదన్న ఆలోచనతో 'ఇందిరమ్మ రైతు భరోసా' కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశామన్నారు. జూన్ 16న పథకాన్ని ప్రారంభించి కేవలం 9 రోజుల్లో 70,11,184 మంది రైతుల ఖాతాల్లో రూ.తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించామని, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ఇస్తున్నామని ఆయన అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నామని సిఎం రేవంత్ తెలిపారు. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల తమకున్న చిత్తశుద్ధి అని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసిందని, అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశామని సిఎం పేర్కొన్నారు.

పదేళ్ల తర్వాత పేదల సొంతింటి కలలకు మళ్లీ రెక్కలు తొడిగామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నేడు గ్రామాల్లో పేదల ఆత్మగౌరవ ప్రతీకలుగా కనిపిస్తున్నాయన్నారు. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని అందుకు గాను రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని నాలుగు ఐటీడిపి ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, సామాజిక న్యాయం కాంగ్రెస్ డిఎన్ఏలోనే ఉంది.ఇటీవల 72వ ప్రపంచ సుందరి పోటీలకు హైదరాబాద్ వేదిక అయ్యిందని, దీంతో మన చారిత్రక కట్టడాలను, వారసత్వ సంపదను ప్రపంచ దేశాలకు చూపించే అవకాశం కలిగిందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశంలోనే ఇది మొదటి సారి అని, గత ఏడాది హైదరాబాద్‌లో వరల్డ్ గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) సదస్సు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు. గ్లోబల్ రైస్ సమ్మిట్ ను కూడా మనం హైదరాబాద్ లో నిర్వహించుకున్నామని ఆయన పేర్కొన్నారు. మన ప్రభుత్వం నిర్వహించిన బయోఏషియా సదస్సుకు 50 దేశాల నుంచి 3,000ల మంది ప్రతినిధులు హాజరయ్యారని సిఎం పేర్కొన్నారు. అంతర్జాతీయ రాజకీయ సదస్సు భారత్ సమ్మిట్- 2025ను మనం హైదరాబాద్ లో నిర్వహించామని, ఈ వేదిక నుంచి మనం తెలంగాణ విజన్ ను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేశామని, అదే తెలంగాణ రైజింగ్ -2047 అని దానికి వచ్చే డిసెంబర్‌లో ఈ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించబోతున్నామని ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవం నుంచి మొదలై గ్రామీణ తెలంగాణ వ్యవసాయ వికాసం వరకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ లో విస్తృతంగా ఉండబోతోందని సిఎం రేవంత్ తెలిపారు. వరదలతో అతలాకుతలం అవుతున్న హైదరాబాద్ ను స్వచ్ఛమైన, సుందరమైన నగరంగా మార్చే సంకల్పాన్ని ఈ విజన్ ఆవిష్కరిస్తుందన్నారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుతో హైదరాబాద్ వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే హామీని ఈ విజన్ డాక్యుమెంట్ అందిస్తుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమయ్యే భారత్ ఫ్యూచర్ సిటీ ఆధునిక ప్రపంచానికి గేట్ వేగా ఏ విధంగా ఉంటుందో ఈ పత్రం వెల్లడిస్తుందని ఆయన తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణ అభివృద్ధికి రాచమార్గంగా ఎలా నిలవబోతోందో తెలంగాణ రైజింగ్ %-% 2047 లో చెప్పబోతున్నామని ఆయన తెలిపారు. 2047 నాటికి దేశ ప్రగతిలో తెలంగాణది కీలక పాత్రగా చేయడమే తమ సంకల్పమని ఆయన పేర్కొన్నారు.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలు తనకు రెండు కళ్లు లాంటివన్నారు. తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఈ వ్యవస్థలు అద్వితీయ పాత్ర పోషిస్తాయని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మన పిల్లల భవితకు ఐటి కేరాఫ్ అడ్రస్‌గా నిలవబోతున్నాయన్నారు. దేశ క్రీడ చరిత్రలో తెలంగాణకు ప్రత్యేక చాప్టర్ ఉండాలి, తెలంగాణను దేశ క్రీడ మైదానంగా తీర్చిదిద్దే బాధ్యత తాము తీసుకున్నామని ఆయన అన్నారు. మేటి క్రీడా కారులను తయారు చేసే ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాల సాధనే లక్ష్యంగా ఇటీవలే నూతన క్రీడా పాలసీని ఆవిష్కరించామని ఆయన తెలిపారు. 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ'ను నెలకొల్పాలని నిర్ణయించామన్నారు. ఈ వర్సిటీ నిర్వహణ కోసం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని ఆయన తెలిపారు. అదే సమయంలో విద్య, నైపుణ్యాల అభివృద్ధికి యంగ్ ఇండియా స్కూళ్ళు, యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో సర్వ హంగులతో సకల వర్గాల విద్యార్థులు చదువుకునేలా యంగ్ ఇండియా స్కూల్స్ సిద్ధం అవుతున్నాయని సిఎం రేవంత్ తెలిపారు. ఇవి భారతదేశ విద్య రంగంలో గేమ్ ఛేంజర్స్ కాబోతున్నాయన్నారు. ఇప్పటికే ఈ దిశగా రూ.15,600 కోట్ల వ్యయంతో 78 పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య రంగం అభివృద్ధికి రూ.39 వేల 575 కోట్ల వ్యయం చేశామని, ఈ మొత్తాన్ని తాము ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నామన్నారు.శాంతి భద్రతలు రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తాయని, దేశంలోనే ది బెస్ట్ అని తెలంగాణ పోలీసులకు పేరుందని సిఎం రేవంత్ తెలిపారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ %-% 2025 ప్రకారం కోటికంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల పోలీసింగ్ లో తెలంగాణ పోలీస్ శాఖ మొదటిస్థానంలో నిలవడం మనకు గర్వకారణమన్నారు. 138 దేశాలు పాల్గొన్న 'వరల్డ్ పోలీస్ సమ్మిట్' (డబ్ల్యూపిఎస్) 2025లో డ్రగ్ కంట్రోల్ కేటగిరీలో మన హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ప్రథమ బహుమతి అందుకోవడం మనకు గర్వకారణమన్నారు.తాము అధికారం చేపట్టే నాటికి గత పాలకులు తమకు వారసత్వంగా రూ.8 లక్షల 21 వేల 651 కోట్లను అప్పులు బకాయిలుగా మిగిల్చి వెళ్లారన్నారు. దీనిలో రూ.6 లక్షల 71 వేల 757 కోట్లను అప్పులు, ఉద్యోగులు, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు రూ.40 వేల 154 కోట్లు అని, ఎస్ఎల్ సబ్ ప్లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు రూ.1 లక్ష 9 వేల 740 కోట్లు అని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# పంద్రాగస్టు స్పీచ్.. ప్రధాని మోడీ రికార్డ్

ఔషధ మొక్కల పెంపకందార్లను ఈ ఆహ్వానితుల జాబితాలో చేర్చారు. వీరంతా కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో తమ ప్రత్యేకతను చాటుకునేందుకు మారుమూల ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఇక దేశంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాల విజయవంతం దిశలో తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తూ వస్తున్న పారిశుద్ధ కార్మికులకు కూడా ఈసారి ఈ వేడుకల దశలో గౌరవం ఆపాదించారు.ప్రపంచంలో కొన్ని దేశాలకు ఆర్థిక స్వార్థం పెరిగిపోయిందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్

ట్రంప్ మన దేశంపై విధించిన టారిఫ్ లను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. కొన్ని దేశాలకు ఆర్థిక స్వార్థం పెరిగిపోయిందని విమర్శించారు. అమెరికా టారిఫ్ ల గురించి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, మన లక్ష్యాలను అందుకోవడానికి ముందుకు సాగడమే ప్రస్తుతం మన విధి అని పేర్కొన్నారు.

మన రైతుల శ్రేయస్సు విషయంలో రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిళ్లకూ తలొగ్గబోమని తేల్చిచెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ మార్కెట్ ను మనమే ఏలాలని, ఆ దిశగా భారత్ ముందుకు వెళుతోందని చెప్పారు. ఈ విషయంలో

భారత్ ను ఏదీ అడ్డుకోలేదని పేర్కొన్నారు. చరిత్ర సృష్టించే సమయం వచ్చిందని వ్యాఖ్యానిస్తూ.. తక్కువ ధరకు అత్యధిక నాణ్యతే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.

ప్రపంచ మార్కెట్ లో నాణ్యమైన వస్తుసేవలను అందుబాటులో ఉంచడం ద్వారా భారతదేశ శక్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఇతరులు చిన్నచూపు చూస్తున్నారనే విషయంపై మన శక్తియంతా వృథా చేసుకోవడం కాకుండా మనల్ని మనం బలంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నం చేయాలని ప్రధాని మోడీ సూచించారు.

# తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది.. కెటిఆర్ ఆరోపణలు

ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్ర్యం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ తరఫున బిఆర్ఎస్ తరఫున హృదయపూర్వకంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇప్పుడు 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుందని పేర్కొన్నారు. అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పాలనలో భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ

పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమం, తలసరి ఆదాయం, వ్యవసాయ విస్తరణలో అద్భుత విజయాలను సాధించి.. జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని కెసిఆర్ నాయకత్వం నిజం చేసిందని అన్నారు. ఎక్కడో 14 స్థానంలో ఉన్న తెలంగాణ 10 ఏళ్లలోనే పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి ధాన్యం ఉత్పత్తిలో అగ్రభాగాన చేరడానికి రైతును రాజునే చేయాలన్న కెసిఆర్ సంకల్పమే కారణం అని పేర్కొన్నారు. ఐటీ రంగం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పల్లె ప్రగతి, పేద వారికి సంక్షేమ కార్యక్రమాలు%ొ%ఇలా ఏ రంగం తీసుకున్న వరల్డ్‌లో భారత దేశానికే లైట్ హౌజ్‌లాగా తెలంగాణ నిలబడ్డదని చెప్పారు. 20 నెలల కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధ కలుగుతుందని

అన్నారు. రైతులు రాజు చేయాలన్న కెసిఆర్ తపన పక్కకు వెళ్లిపోయిందని, స్వాతంత్ర దినోత్సవ వేళ యూరియా కోసం రైతులు చాంతాడంత లైన్లలో చెప్పులు పెట్టి క్యూ కడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ ఆనాటి పాత కాంగ్రెస్ రోజులను రేవంత్ రెడ్డి తీసుకొచ్చిందని విమర్శించారు. సంక్షేమంలో, వ్యవసాయంలో వెనుకబడిందని, ఐటీ, పరిశ్రమలు తరలిపోతున్నాయని చెప్పారు. దానికి ఢిల్లీ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ కారణం అని ఆరోపించారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని, ఆత్మగౌరవంతో బతకాలని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో శ్రీరామ రక్ష అని వ్యాఖ్యానించారు. కులం, మతం లాంటి ఎన్నో అంశాలు మనల్ని విడదీయచ్చు%ొ% కానీ మనందరిని కలిపి ఉంచేది భారతీయత ఒక్కటే అని పేర్కొన్నారు.

# జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. 65కు చేరిన మృతుల సంఖ్య

జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆర్మీకూడా రంగం లోకి దిగింది. ఇప్పటివరకు 30 మృతదేహాలను అధికారులు గుర్తించారు. 190 మందిని రక్షించినట్లు తెలుస్తోంది.

ఈ విపత్తులో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నారని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 వరకు దాటొచ్చని చెబుతున్నారని, ఇది తీవ్ర విషాదకరమైన క్షణం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాద పరిస్థితిపై ప్రధాని మోడీ వాకబు

ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం ఉదయం జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో ఈ విపత్తు గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రధానితో ముఖ్యమంత్రి మాట్లాడుతూ చొసితి గ్రామానికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తానని చెప్పారు. దీనిపై ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. "జమ్ము కశ్మీర్ ఎల్జి, ముఖ్యమంత్రి ఒమర్ మాట్లాడాను. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు " అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన ఎక్స్‌ఖాతాలో పోస్టు పెట్టారు. " ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడాను. కిశ్త్వాడ్ లోని పరిస్థితుల గురించి వివరించాను. ఆయన మద్దతు, సాయానికి తమ ప్రభుత్వం , బాధిత ప్రజలు ఎంతో రుణపడి ఉంటారు " అని

పేర్కొన్నారు.అంతకు ముందు శ్రీనగర్ బక్షి స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సభలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ 65 మంది ప్రాణాలు కోల్పోయారని, పందమంది కన్నా ఎక్కువ మంది గాయపడ్డారని చెప్పారు. ఈ విపత్తులో ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

మృతులను గుర్తించడానికి అధికార యంత్రాంగం అనేక ప్రయత్నాలు చేస్తోంది. వారి ఫోటోలను వాట్సాప్ ద్వారా వారి కుటుంబాలకు పంపిస్తోంది. ఫలితంగా ఇంతవరకు 30 మందిని గుర్తించే వీలు కలిగింది. రక్షించబడిన 160 మందిలో 38 మంది పరిస్థితి క్లిష్టంగా ఉంది. ప్రమాదస్థలం చొసితికి 15 కిమీ దూరంలో పద్దార్ వద్ద అధికార యంత్రాంగం యాత్రికుల సహాయంగా కంట్రోల్ రూమ్ హెల్ప్ డెస్కును ఏర్పాటు చేసింది. కంట్రోల్ రూమ్‌లో ఐదుగురు అధికారులు నిరంతరం పనిచేస్తున్నారు. వివరాలు తెలుసుకోడానికి వీలుగా 9858223125, 600671934, 9797504078, 8492886895, 8493801381, 7006463710 ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేశారు. హెల్ప్ ఏర్పాటు చేసినప్పట్నుంచి అనేక కాల్సును తీసుకున్నారు.చొసితిలో హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితోపాటు , స్థానిక

పోలీసులు, సైనికులు, స్వచ్ఛంద సేవకులు, సహాయ చర్యల్లో పాల్గొన్నారు. బురద, రాళ్ల కింద చిక్కుకున్న మృతదేహాను బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను గుర్తించి ఆస్పత్రికి తరలిస్తున్నారు. గురువారం నుంచి ఇప్పటి దాకా, 200 మందిని సహాయక బృందాలు రక్షించాయి. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. రాళ్ల తాకిడికి మృతదేహాలు ఛిద్రమై, శరీరం లోపలి అవయవాలు బయటకు వచ్చి, గుర్తు పట్టలేని విధంగా మారిపోయాయి. చీనాబ్ నదిలో 10 మృతదేహాలు తేలుతున్నాయని చొసితి గ్రామస్తులు చెప్పారు. వర్షం కురుస్తున్నప్పటికీ సహాయ కార్యక్రమాలు ఆగడం లేదు.

శుక్రవారం ఉదయం నుంచే బాధితుల కోసం వెతుకుతున్నారు. ఎర్త్‌మూవర్ యంత్రాలు బురదమేటలను తవ్వుతున్నాయి. కూలిన చెట్లను విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్నాయి. రాష్ట్ర మంత్రి జావెద్‌దార్ తోపాటు కిస్త్వాడ్ ఎస్పీ నరేష్ సింగ్ ఆ ప్రాంతంలోనే ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. దేశం లోని నలుమూలల నుంచి భారీగా భక్తులు కిస్త్వార్‌లోని మచైల్ మాత ఆలయానికి వస్తూ ఉంటారు. జులై 25న ఈ యాత్ర ప్రారంభమైంది. యాత్రకు వెళ్లే వారికి చొసితి గ్రామమే బేస్ పాయింట్. ఇక్కడ యాత్రికుల కోసం సామూహిక వంటశాలలు ఏర్పాటు చేస్తారు. ఇక్కడే వాహనాలను వదిలి భక్తులు కాలినడకన మచైల్ మాత గుడికి వెళ్తారు. ఈ పరిస్థితుల్లో ప్రమాదం జరగడం అత్యంత విషాదకరం.

# నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

చెన్నై : నాగాలాండ్ గవర్నర్ గణేశన్ శుక్రవారం కన్నుమూశారు. ఈ నెల 8వ తేదీన కిందపడి గాయాలు అయిన 80 సంవత్సరాల గణేశన్ ఇక్కడి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తలకు బలమైన గాయాలు కావడంతో ఆయన కోలుకోలేకపోయారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. 1945లో తంజావూర్‌లో జన్మించిన గణేశన్ చిన్ననాటనే ఆర్ఎస్ఎస్

భావజాలానికి ఆకర్షితులు అయ్యారు. సంఘ్ కార్యకర్తగా చురుగ్గా వ్యవహరించారు. 1991లో తమిళనాడు బిజెపిలో చేరిన గణేశన్ పార్టీని అన్ని స్థాయిల్లో బలోపేతం చేసేందుకు పాటుపడటం వ్యవహరించారు. మధ్యప్రదేశ్ నుంచి బిజెపి కోటాలో రాజ్యసభ సభ్యులుగా వ్యవహరించారు. తరవాత ఆయనను మొదట మణిపూర్ గవర్నర్‌గా నియమించారు. 2022లో బెంగాల్ అదనపు గవర్నర్

బాధ్యతలు కూడా నిర్వర్తించారు. 2023 ఫిబ్రవరి నుంచి నాగాలాండ్ గవర్నర్‌గా ఉంటూ వస్తున్నారు. నాగాలాండ్ గవర్నర్ మృతి పట్ల ప్రధాని మోడీ శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. ఆయన నిబద్ధత, అంకితభావపు జాతీయవాది అని స్పందించారు. తమిళనాడులో బిజెపి బలోపేతానికి అకుంఠిత దీక్షతో పాటుపడ్డారని కొనియాడారు.

# పవర్ కోసం పాపాలు.. ఓట్ల అక్రమాలు:

## బిజెపిపై ఖర్గే విమర్శలు

%న్యూఢిల్లీ : అధికారంలో కొనసాగించేందుకు బిజెపి ఎంతకైనా తెగిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అక్రమాలతో ఎన్నికల్లో గెలవడం ద్వారా బిజెపి తన అధికారం కాపాడుకొంటోంది. పలు సంబంధిత ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. స్థానిక ఇందిరా భవన్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన జాతీయ జెండా ఎగురవేసి, నేతలు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కుర్చీకి అతుక్కుపోయేందుకు బిజెపి దొడ్డిదారులు అనుసరిస్తుంది. ఎంతటి అనైతిక అరాచకం అయినా సాగిస్తుందని ఖర్గే మండిపడ్డారు. ప్రతిపక్షాల ఓట్లకు గండికొట్టేందుకే బీహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల జాబితా సవరణలు చేపట్టారని, దారుణమైన రీతిలో లక్షలాదిగా వదలేశారు, కూలీలకు సాగుతున్నాయని విమర్శించారు. అక్కడ మృతుల పేర్లు జాబితాలలో ఉంటున్నాయి. సజీవుల పేర్లు గల్లంతు అవుతున్నాయి. కొందరు బతికుండగనే చనిపోయిన వారి చిత్రగుప్త చిట్టాలో చేరుతున్నారని విమర్శించారు. సర్‌పై కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమం కేవలం ఎన్నికల్లో గెలుపు కోసం కాదని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకే అని తెలిపారు.

బీహార్ ఓటర్ల జాబితాను, తీసివేసిన ఓటర్ల పేర్లు వివరాలను ఎన్నికల సంఘం బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజల స్పందనను న్యాయస్థానం అర్థం చేసుకుందని వ్యాఖ్యానించారు. అన్ని కేంద్రీయ దర్యాప్తు సంస్థలు బహిరంగంగా రాజకీయ ఉద్దేశంతో పనిచేస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీల నేతలను లక్ష్యంగా చేసుకుని వ్యవహరిస్తున్నాయని , దీనిని సుప్రీంకోర్టు వెలుగులోకి తీసుకురావల్సి ఉందన్నారు. మన విదేశాంగ విధానం విఫలం అయిందని అన్నారు. గతంలో మనం వర్ధమాన దేశాల పక్షాన నిలబడే వాళ్లం. ఇప్పుడు మనం ఇరుగుపొరుగు , దూర ప్రాంత దేశాలతో కూడా సఖ్యత లేకుండా చేసుకుంటున్నామని , ఇది దేశానికి విపత్కర పరిస్థితిని తెచ్చిపెడుతుందని హెచ్చరించారు.

## భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ :దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్ ఇతివృత్తంతోతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు.

అమెరికా

"తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవని, ఇరు దేశాలు మరింత శక్తివంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడించారు.

రష్యా

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సామాజిక ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక ఇతర రంగాల్లో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ వేదికపై తగిన గౌరవం పొందుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంతో చురుకుగా వ్యవహరిస్తోందన్నారు. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఇజ్రాయెల్

భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు ఇజ్రాయెల్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది.

మాల్దీవులు

"మాల్దీవులకు న్యూఢిల్లీ ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని, ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని కాంక్షిస్తున్నట్లు మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు ప్రకటించారు.

సింగపూర్

భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయని , మరిన్ని దౌత్యసంబంధాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.

## సింగిల్ బెడ్ రూం ఇంట్లో 45 మంది ఓటర్లా?:

## మహేష్ కుమార్ గౌడ్

/హైదరాబాద్/: సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ఆయన తెలిపారు.పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్లలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్ర్యం రావడం అంత తేలికైన పనేమీ కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్ర్యం వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## భారత్-పాక్ అణుయుద్ధం వరకు వెళ్లాయి..

## ట్రంప్ మళ్లీ అదే మాట

ఆపానంటూ వైట్‌హౌస్‌లో వెల్లడించారు.

"గత ఆరు నెలల వ్యవధిలో ఆరు యుద్ధాలను ఆపాను. అందుకు నేను చాలా గర్వపడుతున్నా. భారత్-పాక్‌ల విమానాలు గగనతలంలోకి దూసుకెళ్లాయి. 6 నుంచి 7 విమానాలు నేల కూలాయి. అలా ఆ రెండు దేశాలు అణుయుద్ధానికి సిద్ధమవగా, వాటిని మేమే పరిష్కరించాం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన భారత్ తమ నిర్ణయంలో ఎటువంటి విదేశీ జోక్యం లేదని స్పష్టం చేసింది. ఈ అంశంపై లోక్‌సభలో ఇటీవల ప్రధాని మోదీ మాట్లాడుతూ పాకిస్థాన్‌పై దాడులను ఆపాలని తమకు ఏ దేశం చెప్పలేదని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసుకున్న తరువాతే ఆపరేషన్‌కు విరామం ఇచ్చామన్నారు.

అలస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ కానున్న ట్రంప్ శాంతి ఒప్పందానికి రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సిద్ధంగా ఉన్నట్లు తాను భావిస్తున్నానని పేర్కొన్నారు. యుద్ధాన్ని ముగించేందుకు పుతిన్‌కు అరుదైన ఖనిజాలు అందించడానికి యూఎస్ సిద్ధంగా ఉందా? అన్న ప్రశ్నకు ఈ భేటీ రష్యాతోపాటు అమెరికాకూ కూడా చాలా ముఖ్యమన్నారు. వేలాది మంది సైనికులను రక్షించడానికే తాను ఇదంతా చేస్తున్నట్లు వివరించారు. పుతిన్‌తో జరగనున్న ఈ సమావేశం 25 శాతం విఫలం అయ్యే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ క్రమంలో జెలెన్‌స్కీ పుతిన్‌లతో కలిసి మరో సమావేశం ఉంటుందని సూచన ప్రాయంగా చెప్పారు. అందులో యూరోపియన్ నాయకులు ఉండొచ్చన్నారు. అక్కడ మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. పుతిన్, జెలెన్‌స్కీలు కలిసిపోతే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తాను అధికారంలో ఉండి ఉంటే రష్యా-ఉక్రెయిన్ మధ్య అసలు యుద్ధం జరిగి ఉండేది కాదని ఉద్ఘాటించారు.

యుద్ధాన్ని ముగించి , శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ నిజాయితీగా చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని భేటీని ఉద్దేశిస్తూ పుతిన్ ఓ వీడియో విడుదల చేశారు. అణ్వాయుధాలపై నియంత్రణ ద్వారా రష్యా, అమెరికా , యూరోప్ దేశాలతో సహా ప్రపంచమంతా శాంతిని నెలకొల్పవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

సత్యమేవ జయతే
శనివారం 16 ఆగస్టు 2025

## దేశ ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..శుక్రవారం స్వతంత్ర దినోత్సవంసందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బి ఆర్ ఎస్ భవన్ ( పార్టీ జిల్లా కార్యాలయం) లో జాతీయ జెండాను ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా పరాయి పాలన అంతమై మనం సంతోషంగా ఉన్నామని, వారి త్యాగాలకు ఎంతో రుణపడి ఉండాలని కోరుకుంటూ.దేశ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలులి తెలియజేసారు.

## 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



సత్యమేవ జయతే/హత్నూర:79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎలకొండ సాయిలు విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో విద్యార్థి విద్యార్థులకు ఏదో ఒక రకంగా సేవ చేయడం ఎంతో ఆనందాన్నిస్తుందని అందుకు నాకు తోచిన సహాయం వాటర్ బాటిల్స్ పంపించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





వికారాబాద్ జిల్లా..తెలంగాణ రాష్ట్ర హోమ్ గార్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్ పాషా గారి సేవలకు గుర్తింపు...సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..కలెక్టర్ కార్యాలయం లో భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఉత్సవాలలో భాగంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందిస్తున్న వారికి ప్రశంసా పత్రాలను అందించారు..

ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో హోమ్ గార్డు గా విధులు నిర్వర్తిస్తున్న తెలంగాణ రాష్ట్ర హోమ్ గార్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్ పాషా గారు క్రమశిక్షణ మరియు వీధుల పట్ల అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తున్నందుకు వారి సేవలను గుర్తిస్తూ ఉత్తమ సేవకుడిగా ప్రశంసా పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారు, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి గారు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారు మరియు జిల్లా అధికారుల చేతుల మీదుగా చాంద్ పాషా గారు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు తెలంగాణ రాష్ట్ర హోమ్ గార్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్ పాషా గారిని ప్రత్యేకంగా అభినందించారు..

## పాఠశాలకు శుద్ధ జల యంత్రం విరాళం

సత్యమేవ జయతే - నిర్మల్ నిర్మల్ : నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పల్సి గ్రామం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 25 వేల విలువచేసే శుద్ధ జల యంత్రాన్ని గ్రామానికి చెందిన యువకుడు పురం శెట్టి రవికుమార్ అందించి ఔదార్యాన్ని చాటుకున్నాడు. శుక్రవారం పాఠశాలలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా పాఠశాలలో యంత్రాన్ని బిగింపజేసి హెచ్ఎం దొంతుల సురేష్ తో కలిసి ప్రారంభించారు.

పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు శుద్ధ జల సేవనంతో విద్యార్థులకు ఎలాంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఉండేందుకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. 100 లీటర్ల సామర్థ్యం కలిగిన ఈ శుద్ధ జల యంత్రాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని దాత రవికుమార్ సూచించారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల ఆధ్వర్యంలో హెచ్ఎం దొంతుల సురేష్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు శాలువాతో సత్కరించి అభినందించారు.

పాఠశాల అభివృద్ధికి గ్రామంలోని దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని హెచ్ఎం కోరారు. అంతకుముందు పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ బాలేరావ్ గంగాధర్, సాయి కుమార్, టెలికాంబోర్డు మాజీ సభ్యుడు పబ్బు ధర్మపురి, పంచాయతీ కార్యదర్శి పాండు సింగ్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఫర్విన్ షేక్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శంకర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ కార్యాలయం వద్ద వెంకట నరసయ్య గౌడ్, సహకార సంఘం కార్యాలయల వద్ద పిఎసిఎస్ చైర్మన్ లు దామోదర్ రెడ్డి, దుర్గా రెడ్డి,పాఠశాలలో జూనియర్ కళాశాలలోప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతంను ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజలకు వివిధ హోదాలో ఉన్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నేడు మనకు సిద్ధించిన స్వాతంత్రం ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమని మన దేశం వ్యవసాయం, ఉపాధి, ఆర్థిక, సాంకేతిక, విద్య, వైద్యం తో పాటు వివిధ రంగాల్లో చక్కటి పురోగతి సాధించి ప్రపంచ దేశాలలో భారత దేశ గొప్పతనాన్ని చాటి చెప్పేలా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హత్నూర మండలంలో యూరియా కొరత..

**కానరాని వ్యవసాయ శాఖ అధికారులు.**

**ఉన్నత అధికారి ఆదేశాలు బేఖాదర్**




సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కోసం రైతులు మండల దౌల్తాబాద్ లో అన్ని ఫర్టిలైజర్ షాపుల చుట్టూ తిరిగిన సరిపడా యూరియా లేకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. కొందరు ఫర్టిలైజర్ యజమానులు యూరియా బస్తా గోదాంలో ఉన్నప్పటికీ యూరియాతోపాటు మరికొన్ని పురుగుల మందులను కొనుగోలు చేయాలని షరతు విధిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు యూరియా కొరత ఉండడం వల్ల షాప్ యజమానులు ఇలా మాట్లాడడం ఎంతవరకు సరైందని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అధికారులు ఏమాత్రం పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని రైతులు మొండి పడ్డారు.ఇటీవల రాష్ట్ర గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టరు శరత్ దౌల్తాబాద్ లో ఎరువులు దుకాణాని ఆకస్మిక తనిఖీలు చేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు యూరియా ఎరువులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. అయినప్పటికీ వ్యవసాయ అధికారులు మాత్రం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఆదేశాలు బేకాతర్ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూరియా అందుబాటులో ఉండేల చూడాలని రైతులను ఆదుకోవాలని వేడుకున్నారు.

# వర్షం నీటితో పంట చెన్లకు మైత్రి డ్రగ్స్ పరిశ్రమ వ్యర్థ జలాలు....











**పరిశ్రమను మూసివేయాలని రైతులు పరిశ్రమ ఎదుట ఆందోళన...**

**గత నాలుగైదు సంవత్సరాల నుండి వేసిన పంట చేతికి రాక పరిశ్రమ యాజమాన్యనికి పలుమార్లు మొరపెట్టుకున్న వినలేరు...**

నవతెలంగాణ - గుమ్మడిదల వర్షం నీటితో పంట చేన్లకు బొంతపల్లి పారిశ్రామిక వాడలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమ వ్యర్థ జలాలను వదులుతున్నారని పలుమార్లు పరిశ్రమ యాజమాన్యానికి మొరపెట్టుకున్నప్పటికీ వినడం లేదని శుక్రవారం కురిసిన వర్షానికి వ్యర్థ జలాలను విచ్చలవిడిగా వదిలిపెట్టడంతో గుమ్మడిదల గ్రామానికి చెందిన రైతులు ఆగ్రహించి పరిశ్రమ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమ ప్రధాన కార్యాలయం కు వెళ్లి ఎం డి తో మా పంట చెన్లల్లోకి వ్యర్థ జలాలు వచ్చి పంట పూర్తిగా నష్టపోతున్నామని రైతులు రాతపూర్వకంగా వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో రాత్రి కురిసిన వర్షానికి వ్యర్థ జలాలను వదిలిపెట్టడంతో తాము పలుమార్లు చెప్పిన పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆగ్రహంతో పరిశ్రమను మూతవేయాలని పరిశ్రమ ఎదుట ఉదయం సుమారు 8 గంటలనుండి 12 గంటల వరకు నిరసన వ్యక్తం చేశారు. ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి కలుగజేసుకొని పరిశ్రమ లోపలికి వెళ్దామనుకున్న రైతులను సంజాయించి నచ్చజెప్పి పరిశ్రమ లోపలికి వెళ్లొద్దని ఆదేశాలు జారీ చేసినప్పటికీ రైతులు పరిశ్రమ ముందు నిరసనను కొనసాగించారు అనంతరం వ్యర్థ జలాలు వదిలిపెడుతున్న పైపు గొట్టాల వద్దకు పోలీస్లతో, తాహసిల్దార్ ఏం పరమేశం రైతులతో కలిసి వెళ్లి పరిశీలించి అట్టి వ్యర్థ జలాలను శాంపిల్ సేకరణ చేసి సంబంధిత శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు పంపిస్తామని అనంతరం అందులో ఏమైనా రసాయన వ్యర్థ జలాలు వర్షం నీటితో కలిపి వదిలినట్లయితే ఇ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. రైతులు వెంటనే సంబంధిత మండల అధికారుల భరోస పై నిరసన విరమిస్తున్నామని తర్వాత కూడా ఇలాగే వ్యర్థ జలాలను వదిలినట్లయితే రైతుల కుటుంబాలతో కలిసి నిరవధిక సమ్మెకు దిగుతామని పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించారు.


గోపు తామస్ రెడ్డి

**రైతులు గోపు తామస్ రెడ్డి : -**

పరిశ్రమ పక్కన సుమారు 20 ఎకరాలు పంట పొలం ఉందని అట్టి పంట చేనులలో వేసుకున్న పంటలు పూర్తిగా వ్యర్థ జలాలతో నష్టపోతున్నామని పలుమార్లు ఎండికి మొరపెట్టుకున్నప్పటికీ వాళ్లను పట్టించుకోవడంలేదని ఆగ్రహంతో మేము ఈరోజు పరిశ్రమ ఎదుట కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమకు కావలసి ఉంటే ఒక ఎకరం భూమిని ఇస్తామని చెప్పినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో పాటు వర్షం నీటితో పరిశ్రమ వ్యర్థ జలాలను వదిలిపెట్టడం మానుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే పరిశ్రమను మూత వేయించాలని మండల అధికారులకు మొరపెట్టుకున్నారు.

**రైతు రత్నాకర్ రెడ్డి : -**


రత్నాకర్ రెడ్డి

సుమారు ఐదు సంవత్సరాల నుండి పంట చేన్లలోకి హానర్, మైత్రి డ్రగ్స్ పరిశ్రమల నుండి రసాయన వ్యర్థ జలాలు వర్షం నీటిలో వదిలిపెట్టడంతో పంట చేను పూర్తిగా నష్టపోతున్నాయని పరిశ్రమల యజమాన్యాలకు ఫిర్యాదులు చేసిన ఎటువంటి మార్పు రాకపోవడంతో పరిశ్రమ ముందు నిరసనలు కొనసాగించామని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమ యజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని లేనిచో పరిశ్రమలు మూతపడేంతవరకు రైతులతో కలిసి నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాము..

**తాహసిల్దార్ ఎం పరమేశం : -**



పరిశ్రమ ఎదుట రైతులు నిరసన తెలుపుతున్న విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ పరమేశం పరిశ్రమ వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులతో మాట్లాడుతూ పరిశ్రమ రసాయన వ్యర్థ జలాలు వర్షం నీటితో వదులుతున్నట్లయితే సంబంధిత శాఖ అధికారులతో పరిశ్రమపై తగు చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించడంతో ఆందోళన విరమించుకొని ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరిస్తూ చేస్తున్నటువంటి నిరసన కార్యక్రమాలను నిలిపివేశారు.

సత్యమేవ జయతే



## ఓదెలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు..

### - జెండా ఎగురేసిన అధికారులు



సత్యమేవ జయతే –పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను రంగురంగు జెండాలతో శోభాయమానంగా తీర్చిదిద్దుకున్నారు. జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు, ప్రజలకు స్వీట్లు పంచారు. స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళు లర్పించారు.

పోత్కపల్లి సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, తాసిల్దార్ ధీరజ్ కుమార్, పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్, ఎంపీడీవో తిరుపతి, ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ఈవో సదయ్య, ఎంఈఓ రమేష్, ఏపీఎం సంపత్, వ్యవసాయ అధికారి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, పెరక సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు గోపతి ఎల్లయ్య, వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల సదయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు నాగపురి రవి, మత్స్యశాఖ అధ్యక్షుడు మంద కొమురయ్య, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులు, పాఠశాలలో హెచ్ఎంలు జాతీయ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమాలలో పోత్కపల్లి సింగిల్ విండో సీఈవో గోలి అంజిరెడ్డి, నాయకులు ఆకుల మహేందర్, బోడగుంట చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

### తానిపర్తి విజయలక్ష్మి సేవలకు ప్రభుత్వ గుర్తింపు..

### - పంద్రాగస్టు వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారం ప్రదానం



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షురాలిగా తానిపర్తి విజయలక్ష్మి అందించిన సేవలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లభించింది. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమెకు ఉత్తమ సేవా పురస్కారం వరించింది.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 365 రోజులపాటు నిరుపేదల ఆకలి తీర్చేందుకు నిర్విఘ్నంగా చేపట్టిన నిత్య అన్నదానం సేవలను గుర్తించిన ప్రభుత్వం శుక్రవారం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబెదుల్లా కొత్వాల్ సాహెబ్, పెద్దపల్లి, రామగుండం నియోజక వర్గాల శాసనసభ్యులు విజయ రమణ రావు, ఎంఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ప్రధానం చేశారు. రామగుండం లయన్స్ క్లబ్ కు ప్రభుత్వ గుర్తింపు తీసుకువచ్చేలా కృషి చేసి ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం పట్ల గర్వంగా ఉందని లయన్స్ క్లబ్ సీనియర్ ప్రతినిధులు, పి ఎస్ టి లు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## చిగురుమామిడిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో విద్యార్థులు వీధులలో ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలను ఆలపించారు.సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మండల ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని ప్రిసిల్లా ఏంజెల్, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ, ఇందుర్తి, చిగురుమామిడి పశువుల ఆరోగ్య కేంద్రం వద్ద మండల వైద్యాధికారులు సాంబా రావు, శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాసం మధుసూదన్, రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్, ఉదయలక్ష్మి మండల సమాఖ్య కార్యాలయం లో ఏపీఎం మండల రతన, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ పావని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శశిధర్ శర్మ, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, బిజెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, కాంగ్రెస్ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్ జండాలను ఎగురవేశారు. కాగా రేకొండ ప్రభుత్వ పాఠశాలలో సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి వారి తండ్రి మాజీ ఎంపీపీ స్వర్గీయ చాడ ప్రభాకర్ రెడ్డి స్మారకార్థం ప్రతి యేటా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన మొదటి, రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు.ఈ విద్యా సంవత్సరం 10 చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, పెన్నులు పంపిణీ చేశారు. సీతారాంపూర్ లో మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి వారు తండ్రి సంజీవరెడ్డి స్మారకార్థం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బెల్టులు టైలు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో వివిధ శాఖల అధికారులు సింగిల్ విండో కార్యాలయం సీఈవో నర్సయ్య మండల పరిషత్ సూపరింటెంట్ ఖాజా మొహినుద్దీన్, డిప్యూటీ తాసిల్దార్ స్వరూప రాణి, ఆర్ఐ అరుణ్ కుమార్, పార్టీల నాయకులు కరివేద మహేందర్ రెడ్డి, గీకురు రవీందర్, ఎండి సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు, ముక్కెర సదానందం, అందె స్వామి, చిట్టిమల్ల శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, పో తరవేణి వెంకన్న, బోయిని అశోక్, తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కాగా మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని దార్విన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, ఇందుర్తి లో ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి.

## ఖమ్మం రూరల్‌కు అవార్డుల పంట..



ఖమ్మం రూరల్‌కు అవార్డుల పంట..

- ఉత్తమ అధికారులుగా తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, సివిల్ సప్లయ్స్ డీటీ

సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీకి అవార్డుల పంట పండింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖలకు చెందిన అధికారులకు ప్రభుత్వం ఉత్తమ అవార్డులు ప్రకటించింది. ఈ దఫా ఖమ్మం రూరల్ మండలంలోని ముగ్గురు అధికారులకు ఉత్తమ అవార్డులు దక్కాయి. జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఖమ్మం రూరల్ మండలం తాసిల్దార్ పి. రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సివిల్ సప్లయ్ డీటీ విజయబాబు ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలను స్వీకరించారు.

ఏడాదిన్నర క్రితం ఖమ్మం రూరల్ మండల తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాంప్రసాద్ వరుసగా రెండుసార్లు ఉత్తమ అధికారిగా అవార్డులు స్వీకరించడం విశేషం. తమ శాఖ అధికారికి ఉత్తమ అవార్డు రావడం పట్ల ఆయా శాఖల ఉద్యోగులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ముగ్గురు మండలాధికారులకు ఉత్తమ అవార్డులు రావడం పట్ల మండల నాయకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై మారణాయుధాలతో దాడిచేసిన ప్రయత్నించినవారిని అరెస్టు చేయాలి...



సత్యమే వ జయతే . వికారాబాద్ జిల్లా.. రాష్ట్రం గంజాయి నిందితులపై హత్యాయత్నం కేసులు పెట్టి అరెస్టులు చెయ్యాలి సిపిఎం రైతు సంఘం నాయకులు డిమాండ్ నాగారం గ్రామంలో హెూటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని బూతులు తిట్టి భారతమ్మ దాడి చేస్తుండగా అడ్డుపోయిన భర్త అంజిలయ్య పై కర్రలతో రాళ్లతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన రాష్ట్రం గ్రామానికి చెందిన గంజాయి అమ్ముకునే వ్యక్తులు అనంతయ్య ముదిరాజు, బాలరాజు ముదిరాజు వీరి అనుచరులు 5మంది దాడిచేశారు. గ్రామస్తులు ఇరువురికి సర్ది చెప్పిన వినకుండా పైగా వారి అనుచరులకు ఫోన్ చేసి కార్లపై బైకులపై పిలిపించి 2వా సారి 20మందికి పైన వచి దాడి చేస్తుండగా అడ్డుపోయిన గ్రామస్తులపై కూడా మారణాయుధాలతో కట్టెలతో ఇనుప రాడ్లతో కొడుతూ చంపేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు అనేకమంది గాయాలపాలు అయినారు. ధరూర్ పోలీసులకు పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు. 20రోజులుగా నిందితులంకోసం గాలిస్తున్నాము అందరూ దొరికిన తరువాత కేసులు నమోదు చేస్తాము. అంటూ కాలయాపన చేస్తున్న పోలీసుల పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి జిల్లా ఎస్ పి కలెక్టర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. గంజాయి అమ్ముకునే వ్యక్తులు హెూటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై దాడిచేసిన నిందితులపై హత్యాయత్నం కేసులు, మహిళను అవమానించి దాడి చేసినందుకు కేసులు పెట్టి వెంటనే అరెస్టు చెయ్యాలి జైలుకు పంపాలని, లేనిచో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేవీపీస్ రైతు సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## లక్ష్మారెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తా

### - ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే – నర్సాపూర్ నర్సాపూర్ : శివంపేట మాజీ జెడ్పీటీసీ, తన భర్త వాకిటి లక్ష్మారెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తానని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ప్రజలు, కార్యకర్తల అభిమానం ఉన్నన్ని రోజులు ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. లక్ష్మారెడ్డి 26వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని కంజర్ల ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కుటుంబ సభ్యులతో పాల్గొని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రక్తదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పిలిచినా పిలువకున్నా అభిమానంతో తరలివచ్చిన కార్యకర్తలకు, మాజీ ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడు ఆనవాయితీగా వస్తున్న రక్తదాన శిబిరంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారని వెల్లడించారు. కార్యకర్తల అభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానని భావోద్వేగానికి గురయ్యారు.

అలాగే పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదును అందజేశారు. ఆర్థిక పరిస్థితి బాగాలేని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తూ, క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. రక్తదానం ప్రాణదానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరానికి బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. అంతకుముందు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నియోజకవర్గ మాజీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### తెలంగాణ మోటార్స్ కార్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..లి పరిగి పట్టణంలోని కొడంగల్ రోడ్డులో, లక్ష్మాపూర్ గేట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ మోటార్స్ కార్ సర్వీసింగ్ %ం% మల్టీ స్పెషాలిటీ మెకానిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే %ం% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి షాప్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం యాజమాన్యం ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి గారిని సన్మానించారు.

### రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

### - ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సత్యమేవ జయతే – తోగుట్ట తోగుట్ట : రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. వెంకట్రావుపేటలోని ఎపీఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులతో ఆయన మాట్లాడారు. యూరియా లేకపోవడంతో పంట చేల ఎదుగుదల ఆగిపోయిందని, కేసీఆర్ హయాంలో యూరియా కొరత లేదని, కాంగ్రెస్ హయాంలో గోస పడుతున్నామని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యూరియా కోసం రైతులు గోస పడుతున్నా రేవంత్ సర్కార్‌కు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. రైతుకు బస్తా యూరియా కూడా ఇవ్వడం లేదని, ఇదేనా మార్పు అని ఆయన ప్రశ్నించారు. ఆధార్ కార్డు, పాస్ బుక్‌తో గంటల తరబడి నిలబడుతున్నా రైతులకు ఓటీపీ పేర ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువులు, విత్తనాలకు ఇబ్బంది లేదని, ప్రతి మండలానికి పుష్కలంగా అందుబాటులో ఉండడం జరిగిందన్నారు. ఎరువుల కొరత తీర్చని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

సత్యమేవ జయతే
శనివారం16 ఆగస్టు 2025

## పెద్దపల్లి లో ఘనంగా జెండా పండుగ..



సత్యమేవ జయతే –పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కేంద్రమైన పెద్దపల్లి తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయం, పెద్దపల్లి , అప్పన్నపేట సింగిల్ విండో కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్ 79 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, మండల ప్రత్యేకాధికారి కాలిందిని, పెద్దపల్లి, అప్పన్నపేట సింగిల్ విండోలలో చైర్మన్ లు మాదిరెడ్డి నర్సింహరెడ్డి, చింతపండు సంపత్ లు జెండాలను ఎగురవేశారు. అంతకు ముందు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్ తహసీల్దార్ విజేందర్, రవీందర్ , మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి, వ్యాపారవేత్తలు బాలకిషన్ జాకోటియా, తివారి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొనగా ఏఎస్ఐ గౌస్ మియా పోలీసు వందనం చేయగా తహసీల్దార్ గౌరవ వందనం స్వీకరించారు. ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ , ఏపిఎం శైలజా శాంతి, ఏపివో రమేష్ బాబు, ఎంపీవో ఎండీ ఫయాజ్ అలీ, మండల వ్యవసాయశాఖ అధికారి కాంతాల అలివేణి, సీఈవోలు మెట్టు మదన్ మోహన్ , గడ్డి తిరుపతి పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్లలో వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలు..

### - జెండా వందనానికి హాజరైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు



సత్యమేవ జయతే – కోరుట్ల కోరుట్ల : కోరుట్ల పట్టణవాసులు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఆయా వార్డుల్లో వివిధ కుల, యువజన సంఘాలు, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, సీపీఐ పార్టీ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జెండా పండుగను కనుల పండువుగా జరుపుకున్నారు.

త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, పోలీస్ స్టేషన్లో సీఐ సురేష్ బాబు, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి అరుణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాటాలు చేసింది మేము..

### - పదవులు అనుభవించేది మీరు..

### - కొండా సురేఖపై ఫ్రీడమ్ ఫైటర్ ఫైర్



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మరోసారి చేదు అనుభవం ఎదురైంది. పబ్లిక్‌గానే కొండా సురేఖపై ఓ స్వాతంత్ర్య సమరయోధుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాలు మేము చేస్తే.. మీరు పదవులు అనుభవిస్తున్నారంటూ మంత్రి సురేఖపై ఆయన మండిపడ్డారు.

హనుమకొండలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కొండా సురేఖ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను కొండా సురేఖ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రిపై ప్రతాప్ రెడ్డి అనే ఫ్రీడమ్ ఫైటర్ నిప్పులు చెరిగారు. తన సమస్య చెప్పుకుందామంటే కలెక్టర్ అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని, కోర్టు తీర్పు ఉందని చెప్పినా కనీసం పట్టించుకోవడంలేదని కొండా సురేఖకు ప్రతాప్ రెడ్డి తెలుపుతూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పోరాటాలు మేము చేస్తే, పదవులు మీరు అనుభవిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారయన. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతున్న భారత్

### - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : ప్రపంచంలోనే భారత్ అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతున్నదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. స్వాతంత్ర్య ఫలాలను భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. మన కోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం కూడా ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. మన ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించాలని చెప్పారు.

ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా పని చేసినట్లయితే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. దేశ స్వాతంత్ర్యం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. దేశ భవిష్యత్తు బాలలపైనే ఉందని, బాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. స్వాతంత్ర ఫలాలను భావిభారత పౌరులకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

## జగిత్యాలలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

### - జాతీయ పతాకాన్నిఎగురవేసిన మంత్రి అడ్లూరి

### - అలరించిన విద్యార్థుల నృత్యాలు



సత్యమేవ జయతే – జగిత్యాల కలెక్టరేట్జగిత్యాల కలెక్టరేట్ : భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శు క్రవారం ఘనంగా నిర్వహించింది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతికి వందనం చేశారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులు, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. పాఠశాలల విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. చిన్నారులను మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకలల్లో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బీ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## అతలాకుతలం





### అతలాకుతలం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్ష బీభత్సం
- ఉధృతంగా పారుతున్న వాగులు, వంకలు
- మత్తడి దుంకుతున్న చెరువులు, చెక్‌డ్యాంలు
- తెగిపోయిన రోడ్లు, నిండిన అండర్‌పాసులు
- లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం
- పలు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ కట్
- రోడ్డుతెగి అమరరాజ కంపెనీ బస్సుకు ప్రమాదం
- కార్మికులకు గాయాలు : దవాఖానకు తరలింపు
- పోల్కంపల్లి వాగులో చిక్కుకున్న గొర్రెలు, కాపరులు సురక్షితంగా బయటకు..

సత్యమేవ జయతే – మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్ : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో అతలాకుతలమైంది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతోపాటు జడ్చర్ల పట్టణాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ వరదమయంగా మారాయి. అనేక చోట్ల వాగులు, వంకలు పొంగి పొర్లడంతో గ్రామాలకు పట్టణాలకు రాకపోకలు తెగిపోయాయి. ఎక్కడికక్కడ చెరువులు కుంటలు వరదలు ముంచెత్తడంతో అలుగుపారి పంట పొలాలను ముంచెత్తాయి.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని దివిటిపల్లి వద్ద ఐటీ పార్కు జాతీయ రహదారి 44తో కనెక్ట్ చేసిన నాలుగు లేన్ల రహదారి తెగిపోవడం.. ఆ సమయంలో అటుగా వస్తున్న మినీ బస్సు చిక్కుకొని బోల్తా పడింది. ఇందులో అమర్‌రాజా ఫ్యాక్టరీకి పని నిమిత్తం వెళుతున్న కార్మికులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మరోవైపు అప్పన్నపల్లి సమీపంలో రైల్వే అండర్ పాస్‌గోడ భారీ వర్షాల ధాటికి కూలిపోయింది.

అప్రమత్తమైన రైల్వే అధికారులు కాచిగూడ కర్నూల్ రైల్వేలైన్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని ప్రకటించారు. మరోవైపు ఉమ్మడి జిల్లాలోని అనేక అండర్‌పాస్‌లు వరదలతో నిండిపోయాయి.. జడ్చర్ల మండలంలో దుందుభీ నది ప్రమాదకరంగా ప్రవహిస్తున్నది. జడ్చర్ల పట్టణంలోని వంద పడకల దవాఖాన వద్ద ప్రవహిస్తున్న వరదనీటిలో చేపలు పట్టేందుకు వెళ్లిన భాను(24) అనే యువకుడు గల్లంతయ్యాడు. మరోవైపు ఉమ్మడి జిల్లాలోని అనేక మధ్య తరహా ప్రాజెక్టులకు వరద పోటెత్తడంతో సంగంబండ, కోయిల్‌సాగర్, సరళసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు.

బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. జడ్చర్లలో అత్యధికంగా 112 మిలీమీటర్ల వర్షపాతం నమోదుకాగా, మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 98.2 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని అనేక లోతట్టు ప్రాంతాల్లో జలమయమ య్యాయి. దివిటిపల్లి వద్ద వరదకు కోతకు గురైన రహదారిని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి పరిశీలించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయా జిల్లా కలెక్టర్లు హెచ్చరికలు జారీ చేశారు.

మరోవైపు ఆయా జిల్లాలో భారీగా పంట నష్టం సంభవించింది. అనేకచోట్ల వరద ప్రభావానికి పంటలు నీట మునిగాయి. వాగులు, వంకలు ఉప్పొంగడంతో కోస్గి, దౌల్తాబాద్, చిన్నచింతకుంట మండలం వడ్డేమాన్ అండర్ బ్రిడ్జి వద్ద రాకపోకలు నిలిచిపోయాయి. జడ్చర్ల పట్టణంలో కావేరమ్మపేట చెరువు అలుగుపారడంతో జాతీయ రహదారి అనుసంధానిస్తూ పట్టణానికి వెళ్లే సర్వీస్ రోడ్డు పూర్తిగా మునిగిపోయింది. మరోవైపు దివిటిపల్లి వద్ద కూడా జాతీయ రహదారికి వరద తాకిడి వచ్చినప్పటికీ పెద్దగా ప్రమాదం ఏమీలేదని అధికారులు ప్రకటించారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో దుందుబీ నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నాగర్ కర్నూల్ కేసరి సముద్రం చెరువు రెండు వైపులా అలుగుపారుతున్నది. ఉయ్యాలవాడ –చర్లతిర్మలాపూర్ రోడ్డు పొడవునా వరద పారుతున్నది. తూడుకుర్తి సమీపంలోని మసీద్ వద్ద ఓ బైక్, వ్యక్తి కొట్టుకుపోతుండగా.. అప్రమత్తమైన స్థానికులు కాపాడారు. ఉమా మహేశ్వరం ఆలయం వద్ద జలపాతం కనువిందు చేస్తున్నది. ఘాట్ రోడ్‌పై కొండ చరియలు విరిగిపడ్డాయి. వరి, పత్తి పంటలు నీట మునిగాయి. ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదం జరిగితే సమాచారం ఇవ్వాలని కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేశారు. మొత్తంపైన ఉమ్మడి జిల్లాలను వర్షాలు అతలాకు తలం చేశాయి.

## భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శం : ప్రభుత్వ సలహాదారు



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల : భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శమని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి , ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం తరువాత పేదరికం, అసమానతలు,అస్పృశ్యతపై పోరాటం ప్రారంభించి ప్రజాస్వామ్య పునాదులు వేసిందని పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు.అనంతరం దేశభక్తి ఉట్టిపడేలా బాల భవన్, వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఐడీవోసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,స్వాత్రంత్ర సమర యోధులకు ఘనంగా నివాళి అర్పించారు.

ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో అలివేలు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతున్న భారత్

### - ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : ప్రపంచంలోనే భారత్ అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతున్నదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. స్వాతంత్ర్య ఫలాలను భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. మన కోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం కూడా ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. మన ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించాలని చెప్పారు.

ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా పని చేసినట్లయితే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. దేశ స్వాతంత్ర్యం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. దేశ భవిష్యత్తు బాలలపైనే ఉందని, బాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. స్వాతంత్ర ఫలాలను భావిభారత పౌరులకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

## సామాజిక ఓట్ల తొలగింపు ప్రజాస్వామ్యానికి ప్రమాదం , బీజేపీ ఓట్ల చోరీ మానుకోవాలి.భారత్ పై ట్రంపు సుంకలాలు వెనక్కిటిస్కోవాలి -సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్.




. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల జిల్లా సమావేశం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి, ఓటు హక్కుకు ప్రమాదం ఏర్పడింది. అమెరికా ఇండియాపై విధించిన సంకల పన్నులు వెన్నకి తీసుకోవాలి. కుటుమీ భాగస్వామిగా ఎన్నికల కమిషన్ తయారైంది. జాతీయ భావాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. బిజెపి నాయకులు ఆధునిక కాలానికి అనుగుణంగా సూటుబోటు చేసుకున్న, వారి మనసులో ఫ్యూడల్ భావాలు ఉన్నాయి. అని విమర్శించారు. బీజేపీ రాచరిక వ్యవస్థను తేవాలని భావిస్తున్నారు. దేశంలో అనేక మతాలు భాషలు ఆహారపు అలవాట్లు సాంస్కృతిక సంప్రదాయలు ఉన్నాయి. తాత్వికాసింతన కల్పిస్తూనే జాతీయ భావన అవుతుందన్నారు. కానీ బిజెపి సంకుచిత ధోరణితో భావాన్ని భాషను ఆహారాన్ని ఓ జాతికి పరిమితమై ఆలోచిస్తుందని విమర్శించారు. దేశాన్ని విడదీసి ప్రజలో ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. నూతన ఆలోచన నిజం పట్ల బిజెపికి నమ్మకం లేవని, మానవత్వాన్ని అంగీకరించట్లేదని చెప్పారు. ఓవైపు ట్రంపు భారత్ పై అనేక సుంకలాలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం నోరు మెదపకుండా చూస్తుందన్నారు. అంటే బిజెపికి దేశ ప్రజలు అంటే రాజ్యాంగం అంటే పట్టనట్లుగా, ఓ నాజీ ఇట్లర్ పరిపాలనగా మోడీ ప్రభుత్వం తలపిస్తుంది. స్వతంత్రానికి ముందు అందరికీ ఓటు హక్కు లేదని, దేశంలో అందరికీ ఓటును రాజ్యాంగ కల్పించిందని గుర్తు చేశారు. దీనివల్ల భారత్లో అధ్యక్షత తరహాలో పాలన కాకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో ఉందన్నారు. కానీ మోడీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే మనమందరం భారతీయులం భారతదేశ సర్వ బహుమతికారాన్ని కాపాడుకునేందుకు, అమెరికా ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న సుంకోలాలకు పనులకు వ్యతిరేకంగా, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మనమందరం పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రశ్నించాలని, అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, రామకృష్ణ, చంద్రయ్య, సుదర్శన్, నవీన్, నరసమ్మ,నాయకులు మల్కయ్య హబీబ్, రఘు లక్ష్మయ్య ,శ్రీనివాస్ యాదయ్య, సత్తయ్య, లాలయ్య, సత్యాయ్య మహిపాల్ రెడ్డి, అనసూయ, రాజు, ఉలెందర్ తదితరులు పాల్గొన్నారు.

# మినిస్టర్ ఆటో ట్యాక్స్!



**- రేటు కట్టి.. పొట్టగొట్టి..**

**- 20వేల కొత్త ఆటోల అనుమతుల్లో భారీ దందా**

**- కంపెనీ ధరకు అదనంగా రూ.70వేలు వసూలు**

**- 140 కోట్ల కుంభకోణానికి తెరలేపిన నేతలు**

**- ముఖ్యనేతకూ వాటాలున్నాయనే ఆరోపణలు**

- చక్రం తిప్పుతున్న ప్రైవేటు ఫైనాన్షియర్లు

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని హామీ ఇచ్చి గాలికి వదిలేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి జీవనోపాధిని దెబ్బకొట్టారు. బతుకు భారమై పదుల సంఖ్యలో ఆటోడ్రైవర్లు మరణిస్తున్నా చీమకుట్టినట్టు కూడా లేదు. కనీసం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏటా ఆర్థిక సాయం అందించాలని కోరుతుంటే పట్టించుకోవడం లేదు.. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఆటోడ్రైవర్ల దీనస్థితి ఇది.

ఇలాంటి పరిస్థితుల్లో ఆటోడ్రైవర్లను ఆదుకోవాల్సిందిపోయి.. ఇప్పటికే చితికిపోయిన వారి పొట్టగొట్టి రూ.140 కోట్లు దండుకునేందుకు ప్లాన్ వేశారు. కొత్త ఆటోలకు అనుమతుల పేరుతో భారీ దందాకు తెరలేపారు. ఓ మంత్రి నేతృత్వంలో అధికారులు, ప్రైవేట్ ఫైనాన్షియర్లు కుమ్మక్కయ్యి 'ఆటో' ట్యాక్స్‌ను ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- ఒక్కో ఆటోకు రూ.70వేలు అదనం

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఔటర్ రింగు రోడ్డు లోపల కొత్తగా 20వేల సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతి ఇచ్చింది. కాలుష్యాన్ని నియంత్రించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం ప్రకటించినా, తెర వెనక పెద్ద దందా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంపెనీలు నిర్ణయించిన ఆటో ధరలతో సంబంధం లేకుండా తాము నిర్ణయించిన మొత్తం చెల్లించాలని అల్టిమేటం జారీ చేస్తున్నట్టు సమాచారం.

సాధారణంగా సీఎన్జీ ఆటోకు కంపెనీ ధర రూ.2.47లక్షలు, ఎల్పీజీ అయితే రూ.2.36లక్షలుగా ఉన్నది.

కానీ అనుమతి కావాలనుకునేవారి నుంచి 'మినిస్టర్ ఆటో ట్యాక్స్' కలిపి రూ.3.17 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. అంటే ఒక్కో ఆటోకు రూ.70వేలు అదనంగా వసూలు చేస్తున్నారన్నమాట. ఈ బాధ్యతను కొందరు ఫైనాన్షియర్లకు అప్పగించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అదనపు డబ్బులు చెల్లించిన వారికే ఆటోలు అమ్మేలా ప్లాన్ చేసినట్టు తెలిసింది. ఇలా రూ.140 కోట్ల మేర వసూలు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో ప్రభుత్వంలోని ముఖ్య నేతకూ వాటాలు వెళ్తాయని చెప్తున్నట్టు సమాచారం.

- ప్రత్యేక కౌంటర్లు తెరిచి మరీ..

కొందరు ఫైనాన్షియర్లు లక్డీకపూల్, ఖైరతాబాద్, హిమాయత్‌నగర్‌లోని తమ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు తెరిచి 'మినిస్టర్ ఆటో ట్యాక్స్' వసూలు చేస్తున్నట్టు చెప్తున్నారు. వారి సిబ్బంది ఆటో కొనుగోలు చేయాలనుకునే వారిని నేరుగా తమ కార్యాలయాలకు తీసుకెళ్తున్నారని, రూ.3.17 లక్షలకు ఫైనాన్స్ చేయిస్తున్నారని డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ఇన్వాయిస్ ధరకు సంబంధం లేకుండా రూ.70వేలు అదనంగా వసూలు చేస్తున్నట్టు కొంతమంది ఆటో డ్రైవర్లు చెప్తున్నారు. ఈ మార్గంలో వెళ్తేనే అనుమతులు వస్తాయని, ఆర్టీఏ అధికారులు సూచించిన విధంగా ఆటో కోసం దరఖాస్తు పెట్టుకుంటే రాదని బెదిరిస్తున్నారట.

ఇప్పటికే రాజధానిలో 1.40 లక్షలకుపైగా ఆటోలున్నాయి. ఇందులో పెట్రోల్, డీజిల్ ఆటోలను ఓఆర్ఆర్ లోపల నిషేదిస్తున్నట్టు సర్కార్ పేర్కొన్నది. వాటి స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను తీసుకువస్తామని ప్రకటించింది. కానీ ఇప్పుడు జీవో 263తో సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు కూడా అనుమతిచ్చింది.

అయితే ఈ నిబంధనలను కూడా బేఖాతరు చేస్తూ సీఎన్జీ/పెట్రోల్, ఎల్పీజీ/పెట్రోల్ ఆటోలను విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికే నగరంలో ఉన్న వాహనాలకే సరిపడా సీఎన్జీ గ్యాస్ సరఫరా కావడం లేదు. రాత్రుళ్లు క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇలాంటి పరిస్థితుల్లో మరో 20వేల ఆటోలు రోడ్డెక్కితే పరిస్థితి ఏంటనేది రవాణా శాఖ అధికారులకే తెలియాలి. గతంలో 2002లో బూరేలాల్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం హైదరాబాద్ పరిధిలోకి బయటి ఆటోలను నిషేధించారు. పర్మిట్ ఉన్నవాటిని మాత్రమే అనుమతినిచ్చారు. నగర విస్తరణలో భాగంగా 2012లో 20వేల పెట్రోల్/సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతినిచ్చారు.

ఇప్పుడు కాలుష్యాన్ని వెదజల్లే ఆటోలు ఓఆర్ఆర్ లోపల ఉండకూడదని చెప్పి.. మళ్లీ సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలను ప్రోత్సహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయిన ఆటోడ్రైవర్లను ఆదుకుంటామని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు కొత్త ఆటోలను అనుమతించడంపై టీఏటీయూ నాయకులు వేముల మారయ్య, నిరంజన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఆటో కార్మికులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

## కుల మతాలకతీతంగా కదలిరండి జైభారత్ సామాజిక విప్లవ రణభేరి (జోగిపేట) సభను జయప్రదం చేద్దాం

**- సుప్రీంకోర్టు న్యాయవాది మన బిన్ ఫౌండేషన్ చైర్మన్ ముఖీం బాయ్**

**- టీఎస్ ఎస్పీడీసీఎల్ డి.ఈ అమృత రావు**



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : జై భారత్ సామాజిక విప్లవ రణభేరి ఆధ్వర్యంలో ఈనెల 17నాడు జరిగే గాంధీ అంబేద్కర్ల సమావేశం కోసం జరుగుతున్న జై భారత్ 100 సభలో మొదటి సభ జోగిపేట కేంద్రంగా జరగడం గొప్ప విషయమని ఈ సభలను ప్రజలు జయప్రదం చేయాలని సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది మన బీన్ ఫౌండేషన్ చైర్మన్ ముఖీం భాయ్, టీఎస్ ఎస్పీడీసీఎల్ డి ఈ అమృత రావు లు అన్నారు.

అమీన్పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ముఖ్యం బై ఫామ్ హౌస్ లో జరిగిన సన్నాహక సమావేశంలో జై భారత్ సామాజిక విప్లవర రణభేరి ఆధ్వర్యంలో గాంధీ అంబేద్కర్ల ఆశయ సాధన కోసం జరుగుతున్నటువంటి 100 సభలలో భాగంగా మొదటి సభ జగిపేట్ లో డాక్టర్ ముప్పారం ప్రకాశం ఆధ్వర్యంలో నిర్వహించడం గర్వకారణంగా ఉన్నదని ఈ సభలకి ఖధిజ్ఞాసి విజయ విహారం రమణమూర్తి గారు ముఖ్య అతిథిగా చేయడం గొప్ప విషయం అన్నారు.

నేటి వరకు ఈ దేశంలో మహనీయుల చరిత్రపై జరిగిన తప్పుడు ప్రచారాన్ని ఈ సభల ద్వారా ఎండగట్టాలని సామాజిక వాదులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జై భారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కన్వీనర్ ఖధిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం, ప్రముఖ న్యాయవాది మాతంగి చిరంజీవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్కగళ్ళ బిక్షపతి, జై భారత్ నాయకులు తప్పుడు రమేష్, దయాకర్, జై భారత్ విద్యార్థి నాయకులు గంగపురం రాబర్ట్, అరేటీ విజయ్, దుదగొండ శివ కుమార్, రెండ్లపల్లి రోహిత్, పల్లే కిషోర్ కుమార్, మన బిన్ ఫౌండేషన్ సభ్యులు జావీద్, చింటూ, రవి, ఎండి ఉమర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని మాజీర నగర్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయం ముందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వతంత్ర సంగ్రామంలో జీవితాలను పణంగా పెట్టిన త్యాగధనులకు నివాళులర్పించారు. అనంతరం అనంతరం మిఠాయిలు పంచుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేలు మాట్లాడుతూ.. ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని, అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లకడారం మాణిక్ ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, కోశాధికారి శేఖర్, స్వాగత్ ప్రభు, సురేష్, నర్సింలు, అనిల్, అంజయ్య, రామ్ చందర్, చెన్నయ్య, మహేందర్, చేర్యాల ఆంజనేయులు, సుభాష్, రామ్ చందర్, సుదర్శన్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- ఆర్ఎస్ఐ సంతోష్**




సత్యమేవ జాయతే - ఇబ్రహింపట్నం ఇబ్రహింపట్నం : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఆర్ఎస్ఐ సంతోష్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకపోవటం వలన కలిగే అనర్థాలపై వివరించారు.

ప్రతి ఒక్కరు మోటర్‌సైకిల్‌పై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించటంతో పాటు కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని వారు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సోమనాథ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.ద

## బాలికపై హత్యాచారం కేసులో నిందితుడికి 12 ఏళ్ల తర్వాత రెండు ఉరిశిక్షలు




సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : నిందితుడికి రెండు ఉరిశిక్షలు, రూ.1.10 లక్షలు జరిమానా.. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశం

నిందితుడికి జైలు శిక్ష విధించిన పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజా రమణి

2013లో నల్గొండకి చెందిన 12 ఏళ్ల బాలికపై హత్యాచారం చేసిన నిందితుడు

నిందితుడు నల్గొండకు చెందిన మోహమ్మీ ముకర్రం

ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి అనంతరం హత్య చేసి.. మృతదేహాన్ని మురికి కాల్వలో పడేసిన నిందితుడు

బాలిక కనిపించడం లేదని నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబసభ్యులు

నిందితుడిపై పోక్సో, హత్య నేరం కేసు నమోదు చేసిన పోలీసులు

పదేళ్లుగా నల్గొండ జిల్లా కోర్టులో నడుస్తున్న వాదనలు

అయితే హత్య చేసినందుకు దోషి మహ్మద్ ముక్రంకు ఐపీసీ ప్రకారం ఉరిశిక్ష రూ.50 వేల జరిమానా, అలాగే అత్యాచారం చేసినందుకు పోక్సో చట్టం ప్రకారం ఉరిశిక్ష, రూ.50 వేల జరిమానా, మరియు ఆధారాలు నాశనం చేసినందుకు ఐపీసీ చట్టం ప్రకారం ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించిన కోర్టు

తీర్పు పై హర్షం వ్యక్తం చేసిన బాలిక కుటుంబ సభ్యులు

## ఉత్తమ సేవలకు పురస్కారాలను అందుకున్న వ్యవసాయ, ప్రాథమిక ఆరోగ్య అధికారులు...





సత్యమేవ జయతే - గుమ్మడిదలదేశవ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయగీతం పాడుతూ త్రివర్ణ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో 79వ స్వతంత్ర దినోత్సవ శుభ సందర్భని పురస్కరించుకొని మండలాల వారిగా అధికారుల ఉత్తమ సేవలను గుర్తించి మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి ఎస్ మధుకర్, వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాలను అందుకున్నారు. మా సేవలను గుర్తించి సేవ పురస్కారాన్ని అందించి మాకు మరింత బాధ్యతను పెంచారని అన్నారు.

## వికారాబాద్ సి ఐ కి ఉత్తమ ప్రశంస పత్రం...



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన 79 స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. సందర్భంగా వికారాబాద్ సిఐ. బి. బీమ్ కుమార్ కు తెలంగాణా రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి ల చేతుల మీదుగా సి ఐ బీమ్ కుమార్ ను అభినందనలు తెలిపారు..

సత్యమేవ జయతే

శనివారం16 ఆగస్టు 2025

# ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది.





**చరిత్రలో ఆగస్టు15కు ఓ విశిష్ట స్థానం ఉంది.**

**మహానుభావుల త్యాగాలపరితమే స్వతంత్ర దినోత్సవం.**

**అన్నదాతల సంకల్పానికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.**

**గత పాలకుల పాపాలు శాపలై రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి.**

**79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయం వద్ద చేసిన స్పీకర్.. గడ్డం ప్రసాద్ కుమార్.**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి :ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఎగురవేశారు. మొదటగా జిల్లా సాయుధ బలగాల గౌరవ వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సభాపతి మాట్లాడుతూ.. చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, రెండు శతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహత్తరమైన రోజు ఇదన్నారు. మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని, మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనము నిర్మించుకున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి గత ఏడాదిన్నరలోనే 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని అన్నారు. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాసిందని ఆయన అన్నారు.

జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాజీ పడలేదని ఆయన తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తుట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని,

ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయబడినదని స్పీకర్ తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తూ దీని కోసం ఏడాదికి 16 వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 10 వేల 885 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని, ఇప్పటివరకు బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేస్తుకున్న ఒక వెయ్యి 227 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 58 లక్షల రూపాయల చెల్లింపులు జరిగినట్లు ఆయన తెలిపారు.

గిరిజన సమూహాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి జిల్లాలోని చెంచు జాతి వారికి 520 ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు.

ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం రాష్ట్ర ప్రభుత్వం విజయాలలో మరో మైలురాయని , ఈ పథకం కింద ఆడబిడ్డలకు 6 వేల 790 కోట్లు ఆదా అయ్యాయన్నారు.

వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన అన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు సబ్సిడీపై కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 4 వేల 300 సిలిండర్లను పంపిణీ చేసినట్లు స్పీకర్ తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం జిల్లాలోని మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఇప్పటి వరకు 47 కోట్ల 93 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం అందజేసినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోందని అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించి 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ, పేదల మనసు తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారని,జిల్లాలో కొత్తగా 25 వేల 669 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2024%-%25 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 1 లక్ష 49 వేల 882 మంది రైతుల వివరాలు సేకరించి ఎల్ఐసీ పాలసీలో నమోదు చేయబడిందని ఇప్పటివరకు 980 మంది రైతులు మరణించగా, ప్రతి రైతు మరణానికి సంబంధించి 5 లక్షల రూపాయల చొప్పున మొత్తం 49 కోట్ల రూపాయలు వారి కుటుంబ సభ్యుల నామినీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామని ఈ పథకం వల్ల వికారాబాద్ జిల్లాలో గడిచిన ఏడాదిన్నర కాలంలో 25 వేల 45 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందుకు గాను 65 కోట్ల 29 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.

సీఎంఆర్ పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో 9808 మంది లబ్ధిదారులకు 56 కోట్ల 24 లక్షల 63 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయించడం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించడం, పెట్రోల్ బంక్ ల నిర్వహణ, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీకి అద్దె బస్సులు ఇప్పించడం వంటికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు .

రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం మొత్తంగా 46 వేల 689 కోట్లను సమకూర్చిందని ఆయన పేర్కొన్నారు. తాండూరు పట్టణంలో అభివృద్ధి పనులు మరియు మౌళిక వసతుల కల్పనకు 7 కోట్ల 32 లక్షలతో అంచనాలు రూపొందించగా గత నెలలో శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రైతుకు మద్దతు ధర చెల్లించుట గురించి వికారాబాద్ జిల్లాలో గత యాసంగిలో మొత్తం 13 వేల 877 మంది రైతుల నుండి 98 వేల 343 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 230 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందని అలాగే సన్న రకం వరి ధాన్యంకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటిల ఆద్వర్యంలో 58 వేల 650 మెట్రిక్ టన్నుల సామర్థ్యము కల్గిన 25 గోదాములు ఉన్నాయని, నాబార్డు స్కీం కింద మరో 40 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యము కల నూతన గోదాములు జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

రైతుల సంక్షేమ%శీ% కోసం తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి 30 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంబించటం జరిగిందని, వికారాబాద్ పట్టణంలో రైతులు, వినియోగదారుల సౌకర్యం కోసం 50 లక్షలతో రైతు బజారు నిర్మాణం జరుగుతున్నదని ఆయన అన్నారు.

అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునే విదంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజవర్గానికి 200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేసిందని,

కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్ మరియు ఫిజియోథెరపీ కాలేజీ నిర్మాణానికి 197 కోట్ల 50 లక్షలు మంజూరై పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు.

జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, బాలుర వసతి గృహాలు, ఒక జూనియర్ కళాశాల, మూడు కాలేజీ హాస్టళ్లలో మొత్తం 3 వేల 737 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించుకుంటున్నామని, 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి నలుగురు గిరిజన విద్యార్థులకు డాక్టర్ అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం కింద ఒక్కొక్కరికి 20 లక్షల రూపాయల చొప్పున మొత్తం 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అన్నారు.

ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతను తీర్చిదిద్దేందుకు తాండూరు, వికారాబాద్ మరియు మర్పల్లి ఐటిఐ లను టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చడానికి 23 కోట్లతో నిర్మిస్తున్న భవనాలు పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో భాగంగా జిల్లాలో 954 పాఠశాలల్లో 17 కోట్ల 55 లక్షలతో పనులు పూర్తి చేయడం జరిగిందని , 2025 - 26 విద్యా సంవత్సరమునకు గాను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తులను పంపిణి చేయడ%శీ% జరిగిందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు మొత్తం ఒక వెయ్యి పదకొండు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలవుతుందని ఈ పథకం క్రింద 93 వేల 151 విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు.

జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 19 పాఠశాలల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్య భోధనను ప్రారంభించడం జరిగిందని తెలిపారు .

20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ జరిగిందని

జిల్లాలో వివిధ శాఖలలో మొత్తం ఒక వెయ్యి 620 నూతన ఉద్యోగాలు నియామకాలు చేపట్టామని తెలియజేయుటకు సంతోషిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని 2025 ఏప్రిల్ 14వ తేది నుండి అమలులోకి తీసుకొచ్చినదని ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు సంబంధించిన 14000 భూ భారతి దరఖాస్తులకు గాను 9500 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, మిగిలినవి పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో భాగంగా మొదటగా 236 రెవెన్యూ క్లస్టర్లకు గాను గ్రామ పాలన అధికారుల నియామకం జరుగుతోందని,

భూ భారతి చట్టం-2025 క్రింద, భూ మార్పిడికి సంబంధించి సర్వే స్కెచ్ లు తయారుచేయుటకు జిల్లాలో 139 మంది అర్హులైన అభ్యర్థులకు మొదటి విడత శిక్షణ పూర్తి చేయడం జరగిందని అంతే కాకుండ మరొక 128 మంది అర్హులైన అభ్యర్థులకు రెండో విడత క్రింద శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 496 మంది లబ్దిదారులకు 4 కోట్ల 96 లక్షలు పంపిణీ చేయడం జరిగిందని అలాగే షాది ముబారక్ పథకం కింద 111 మంది లబ్దిదారులకు ఒక కోటి 11 లక్షలు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు

మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 1,429 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించి 1,920 కిలోమీటర్ల పైప్ లైన్ వేసి మొత్తం 2 లక్షల 2 వేల 120 ఇళ్లకు నల్లాలను బిగించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

జిల్లాలో 55 కోట్ల రూపాయల వ్యయంతో 17 కొత్త 33/11 కె.వి. సబ్ స్టేషన్లు మంజూరు కాగా, తాండూర్, దౌల్తాబాద్ మండలాలలో 2 సబ్ స్టేషన్లు ఉపయోగంలోకి రాగా, మిగతావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

జిల్లాలో ఇప్పటి వరకు 395 మంది రైతులు ఒక వెయ్యి 510 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేశారని, 2025-26 సంవత్సరంకి గాను 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఉందని అందులో భాగంగా ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంను

615 ఎకరాల్లో 35,000 ఆయిల్ పామ్ మొక్కలు ఒకే రోజు జిల్లా వ్యాప్తంగా నాటడం జరిగిందని తెలిపారు .వన మహొత్సవంలో భాగంగా 2 లక్షల 55 వేల మొక్కలు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ద్వారా నాటడం జరిగిందని, సూక్ష్మ నీటి పథకం ద్వార డ్రిప్, స్ప్రింక్లర్లను ప్రభుత్వం సబ్సిడీతో అవసరమైన రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని ఒక వెయ్యి 129 అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మీ పథకం ద్వారా మహిళలు, చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక ఆహారం, కోడిగుడ్లు, పాలు ఇవ్వబడుతున్నాయని, జిల్లాలో కొత్తగా 51 అంగన్‌వాడీ భవనాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.

మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 91 మంది దివ్యాంగులకు లాప్ టాప్లు, మోటారు వెహికల్స్, వీల్‌చైర్స్, వినికిడి పరికరాలు, ట్రై సైకిల్స్ వంటి పరికరాలు పంపిణీ చేశారు, మరియు జనవరి 2025 నుండి ఇప్పటివరకు 18 మంది దివ్యాంగులకు 9 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించగా, మరో 25 యూనిట్లు మంజూరు చేయబడ్డాయన్నారు.

జిల్లాలోని 19 మండలాలకు సంబందించి 1 లక్ష 63 వేల 703 మహిళలతో 16 వేల 54 పొదుపు సంఘాలు, 657 గ్రామ సంఘాలు, 19 మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్య అద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,

స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 468 సంఘాలకు 13 కోట్ల 82 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.

చేయూత పథకం ద్వారా జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 695 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 24 కోట్ల 63 లక్షల రూపాయలు చెల్లించబడుతోందని ఆయన తెలిపారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద2025-26 సంవత్సరంలో 99.76 శాతం పనిదినాలను కల్పించడం ద్వారా వికారాబాద్ జిల్లా రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలిచిందని,

జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో కలిపి మొత్తం 2 వేల 760 మహిళ సంఘాలు ఏర్పాటయ్యాయనిఇందులో 25 వేల 397 మంది మహిళలు సంఘ సభ్యులుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నాలుగు మునిసిపాలిటీల్లోని 152 మహిళ సంఘాలకు 19 కోట్ల 52 లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా లింకేజ్ ఆయన అన్నారు.

2023%-%24 మరియు 2024%-%25 ఆర్థిక సంవత్సరాల వడ్డీ రాయితీలో భాగంగా మొత్తం 2,640 మహిళ సంఘాలకు 3 కోట్ల 67 లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు .

జిల్లాలో పశు సంవర్ధక శాఖ ద్వారా పశువులలో సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని రకాల టీకాలు వేయడంతో పాటు అధిక పాల ఉత్పత్తిను ప్రోత్సహించే హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శితం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

2024%-%25 ఆర్థిక సంవత్సరంలో వికారాబాద్ జిల్లాలోని 12 చెరువుల్లో మొత్తం 12 లక్షల 97 వేల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగిందని. 2025%-%26 సంవత్సరానికి, జిల్లాలోని 778 చెరువుల్లో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని స్పీకర్ తెలిపారు.

జిల్లాలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు బస్తీ దవఖానాలు, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడం జరుగుతున్నదని, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఈ సంవత్సరము 4 లక్షల 27 వేల 955 మంది ఔట్ పేషెంట్లకు వైద్య సేవలు అందించడం జరిగిందని వ పట్టణంలో 300 పడకల జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం, పరిగి పట్టణం లోని 30 పడకల హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా శంకుస్థాపన చేయడం జరిగిందని తాండూరులో 250 పడకలతో జిల్లా ఆసుపత్రి, 150 పడకలతో మాతా శిశు హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను మాతా శిశు హాస్పిటల్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన అన్నారు.

జిల్లాలో మొత్తం 1179 చిన్న, పెద్ద చెరువులు ఉండగా కోట్ పల్లి వాగు ప్రాజెక్ట్ ఆధునీకరణకు 90 కోట్లు, జుంటుపల్లి వాగు ప్రాజెక్ట్ కు 12 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, జిల్లాకు సాగునీరు అందించే పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక వెయ్యి 470 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందని ఆయన తెలిపారు.

జిల్లాలో 115 కోట్లతో 23 చెక్‌డ్యామ్‌లు మంజూరై, పనులు పురోగతిలో ఉన్నాయని,

సర్పన్‌పల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు 3 కోట్ల 60 లక్షల మంజూరుకై పరిపాలన ఆమోదం కోసం సమర్పించామని స్పీకర్ తెలిపారు.

వికారాబాద్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నాం. మోమిన్ పేట్ మండలం ఎన్కతలలో 45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాలో మొత్తం 1, 909 సూక్ష్మ, చిన్న, మధ్యస్థ, మెగా పరిశ్రమలు 2 వేల 319 కోట్ల పెట్టుబడులతో స్థాపించబడి 7 వేల 639 మందికి ఉపాధి కల్పించబడుతుంది అని తెలిపారు.

2025%-%26 వనమహొత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీశాఖ ద్వారా ఇప్పటివరకు 30 లక్షల మొక్కలు నాటారని,

2 కోట్ల రూపాయలతో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సందర్శకుల సౌకర్యార్థం నాలుగు కాటేజీలతో పాటు నైట్ క్యాంపింగ్, జంగిల్ సఫారీ వసతులు అనంతగిరి లో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

పర్యాటక అభివృద్ధి కోసం జిల్లా పరిధిలో 10 కోట్ల రూపాయల నిధులతో అనంతగిరి, కోట్ పల్లి, గొట్లపల్లి అంతారం , బొంరాస్ పేట్, జాఫర్‌పల్లిలో అయిదు పట్టణ ఉద్యానవనాలు మంజూరయ్యాయని, అనంతగిరి స్వదేశీ దర్శన్ పథకంలో భాగంగా అనంతగిరి, కోట్ పల్లి ప్రాజెక్టు, సర్పన్ పల్లి, బుగ్గ రామేశ్వరంలను 110 కోట్లు రూపాయలతో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు.

అనంతగిరి గుట్టను వెయ్యి కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్టు ద్వారా రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు.

జిల్లాలో రోడ్ల అభివృద్ధి, వంతెనలు, భవనాలు వంటి 48 పనులకు 2 వేల 91 కోట్లు మంజూరయ్యాయని ప్రస్తుతం ఈ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని,

అదేవిధంగా వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం 235 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, ఈ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

జిల్లాలో పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా బిటి రోడ్లు, ఆరోగ్య కేంద్రాలు, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి మొత్తం 1,475 పనులు మంజూరు చేయగా, ఇప్పటివరకు 997 పనులు పూర్తయ్యాయని వీటికి మొత్తం 144 కోట్ల 37 లక్షల రూపాయల వ్యయం కాగా, మిగిలిన పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేస్తున్నారని కోడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరానికి గాను 150 కోట్లు మంజూరు కాగా 713 పనులకు గాను 142 కోట్ల పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.

జిల్లా వ్యాప్తంగా 'నేను సైతం' ద్వారా 7 వేల 327 సిసి టివిలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందని,

జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేయడము జరిగిందని ఆయన తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్- 1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చిందని ఆయన తెలిపారు.

స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని ఆయన తెలిపారు.

విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు సభాపతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ ఉత్సవాలలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీవో వాస్తు చంద్ర, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు..

# ముకుందా.. ముకుందా..

**కృష్ణాష్టమి , జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని కూడా పిలుస్తారు , ఇది విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారమైన కృష్ణుడి జననాన్ని జరుపుకునే వార్షిక హిందూ పండుగ. గీత గోవిందం వంటి కొన్ని హిందూ గ్రంథాలలో, కృష్ణుడిని సర్వోన్నత దేవుడిగా మరియు అన్ని అవతారాలకు మూలంగా గుర్తించారు. కృష్ణుడి జననాన్ని శ్రావణ మాసంలో ( అమంత సంప్రదాయం ప్రకారం ) చీకటి పక్షంలోని ఎనిమిదవ రోజు ( అష్టమి ) జరుపుకుంటారు మరియు ఆచరిస్తారు . పూర్ణిమంత సంప్రదాయం ప్రకారం , కృష్ణుడి జననాన్ని భాద్రపద మాసంలో చీకటి పక్షంలోని (కృష్ణ పక్షు) ఎనిమిదవ రోజు (అష్టమి) జరుపుకుంటారు .**

ఇది ఒక ముఖ్యమైన పండుగ, ముఖ్యంగా హిందూ మతం యొక్క వైష్ణవ సంప్రదాయంలో. జన్మాష్టమితో ముడిపడి ఉన్న వేడుకల ఆచారాలలో వేడుక పండుగ, మత గ్రంథాలను చదవడం మరియు పారాయణం చేయడం, భాగవత పురాణం ప్రకారం కృష్ణుడి జీవితానికి సంబంధించిన నృత్యం మరియు ప్రదర్శనలు , అర్ధరాత్రి వరకు భక్తి పాటలు (కృష్ణుడు జన్మించిన సమయం) మరియు ఉపవాసం ( ఉపవాసం ) ఉన్నాయి. కొందరు అర్ధరాత్రి విందుతో తమ పగటిపూట ఉపవాసాన్ని విరమిస్తారు. కృష్ణ జన్మాష్టమి భారతదేశం మరియు విదేశాలలో విస్తృతంగా జరుపుకుంటారు.

సంస్కృత పదం జన్మాష్టమి యొక్క అర్థాన్ని "జన్మ" మరియు "అష్టమి" అనే రెండు పదాలుగా విభజించడం ద్వారా అర్థం చేసుకోవచ్చు. "జన్మ" అనే పదానికి జననం మరియు " అష్టమి " అనే పదానికి ఎనిమిది అని అర్థంబీ అందువల్ల, కృష్ణ జన్మాష్టమి అంటే భాద్రపద మాసంలో (ఆగస్టు–సెప్టెంబర్) చీకటి పక్షం ( కృష్ణ పక్షం ) ఎనిమిదవ రోజున కృష్ణుడి జన్మదిన వేడుక .



కృష్ణుడి జీవితం గురించి సమాచారం మహాభారతం , పురాణాలు మరియు భాగవత పురాణాలలో గుర్తించబడింది . కృష్ణుడు దేవకి (తల్లి) మరియు వాసుదేవుడి (తండ్రి) ల ఎనిమిదవ కుమారుడు . %ళి 5 రి% ఆయన జన్మించిన సమయంలో, హింసలు ప్రబలంగా ఉన్నాయి, స్వేచ్ఛలు నిరాకరించబడ్డాయి మరియు రాజు కంసుడి ప్రాణాలకు ముప్పు ఏర్పడింది. %ళి 14 రి% కృష్ణుడు భారతదేశంలోని మధురలోని ఒక జైలులో జన్మించాడు , అక్కడ అతని తల్లిదండ్రులు అతని మామ కంసుడు నిర్బంధించారు. %ళి 5 రి% దేవకి వివాహ సమయంలో, దేవకి ఎనిమిదవ కొడుకు తన మరణానికి కారణం అవుతాడని ఒక దివ్య స్వరం కంసుడిని హెచ్చరించింది. %ళి 5 రి% ఈ ప్రవచనాన్ని ధిక్కరించే ప్రయత్నంలో, కంసుడు తన సోదరి దేవకి మరియు ఆమె భర్తను జైలులో పెట్టాడు మరియు ఆమె పుట్టిన మొదటి ఆరుగురు నవజాత శిశువులను వెంటనే చంపాడు. %ళి 5 రి% దేవకి గదిని కాపాడటానికి బాధ్యత వహించే కాపలాదారులు నిద్రపోయారు మరియు కృష్ణుడు జన్మించిన సమయంలో గది తలుపులు అద్భుతంగా తెరవబడ్డాయి. %ళి 5 రి% ఈ సంఘటనల ఫలితంగా వాసుదేవుడు కృష్ణుడిని యమునా నది దాటి తన పెంపుడు తల్లిదండ్రులు యశోద (తల్లి) మరియు నంద (తండ్రి) వద్దకు పంపాడు. %ళి 5 రి% ఈ పురాణాన్ని జన్మాష్టమి నాడు ప్రజలు ఉపవాసాలు ఉండటం, కృష్ణుడి పట్ల ప్రేమతో భక్తి పాటలు పాడటం మరియు రాత్రి వరకు జాగరణ చేయడం ద్వారా జరుపుకుంటారు. %ళి %కృష్ణుడి బాల్యం మరియు యవ్వన జీవితంలో, కృష్ణుడి సవతి సోదరుడు బలరాముడు అతనికి "నిరంతర సహచరుడు"గా ఉన్నాడు. వెన్న దొంగిలించడం, దూడలను వెంబడించడం, ఆవుల దొడ్లలో ఆడటం మరియు కుస్తీ పోటీలలో పాల్గొనడం వంటి వ్రజ, బృందావనం, ద్రవర్క మరియు మధురలలో జరుపుకునే ప్రధాన కార్యక్రమాలలో బలరాముడు కృష్ణుడితో కలిసి ఉన్నాడు. %ళి 16 రి

కొన్ని సంఘాలు కృష్ణుడి ఇతిహాసాలను మక్కన్ చోర్ (వెన్న దొంగ) గా జరుపుకుంటారు .

కృష్ణ జన్మాష్టమి ప్రపంచవ్యాప్తంగా కృష్ణులకు మరియు హిందువులకు గణనీయమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది మరియు ఇది వారి ప్రాంతీయ మరియు సాంస్కృతిక ఆచారాలను బట్టి విభిన్న రూపాల్లో జరుపుకుంటారు. %ళి 17 రి ళి 6 రి% హిందువులు ఉపవాసం ఉండటం, పాడటం, కలిసి ప్రార్థించడం, ప్రత్యేక ఆహారాన్ని తయారు చేయడం మరియు పంచుకోవడం, రాత్రి జాగరణలు చేయడం మరియు కృష్ణ లేదా విష్ణు దేవాలయాలను సందర్శించడం ద్వారా జన్మాష్టమిని జరుపుకుంటారు. మధుర మరియు బృందావనం ప్రదేశాలను యాత్రికులు సందర్శిస్తారు. %ళి 10 రి% కొన్ని మందిరాలు జన్మాష్టమికి ముందు రోజులలో భగవద్గీత పఠనాన్ని నిర్వహిస్తాయి . %ళి 18 రి% అనేక ఉత్తర భారత సమాజాలు రాస లీల లేదా కృష్ణ లీల అని పిలువబడే నృత్య–నాటక కార్యక్రమాలను నిర్వహిస్తాయి . %ళి 15 రి% రాస లీల సంప్రదాయం మధుర ప్రాంతంలో, మణిపూర్ మరియు అస్సాం వంటి భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలలో మరియు రాజస్థాన్ మరియు గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా ప్రాచుర్యం పొందింది . దీనిని అనేక మంది ఔత్సాహిక కళాకారుల బృందాలు ప్రదర్శిస్తాయి, వారి స్థానిక సమాజాలు ఉత్సాహపరుస్తాయి మరియు ఈ నాటక–నృత్య నాటకాలు ప్రతి జన్మాష్టమికి కొన్ని రోజుల ముందు ప్రారంభమవుతాయి. %ళి 19 రి ళి 20 రి% ప్రజలు తమ ఇళ్లను పువ్వులు మరియు కాంతితో అలంకరిస్తారు. %ళి 21 రి% ఈ రోజున, ప్రజలు "హరే కృష్ణ హరే కృష్ణ, కృష్ణ- కృష్ణ హరే హరే" అని జపిస్తారు. జన్మాష్టమి వేడుక తర్వాత దహి హండి జరుపుకుంటారు , దీనిని మరుసటి రోజు జరుపుకుంటారు. %ళి 22 రి ళి 23 రి

%కృష్ణుడు అర్ధరాత్రి జననం తర్వాత, శిశువు కృష్ణుడి రూపాలను స్నానం చేయించి, బట్టలు కట్టించి, తరువాత ఊయలలో ఉంచుతారు. భక్తులు ఆహారం మరియు స్వీట్లు పంచుకోవడం ద్వారా ఉపవాసం విరమిస్తారు. మహిళలు తమ ఇంటి తలుపులు మరియు వంటగది వెలుపల చిన్న పాదముద్రలను గీస్తారు, వారి ఇంటి వైపు నడుస్తారు, ఇది కృష్ణుడు వారి ఇళ్లలోకి ప్రయాణానికి ప్రతీక. %ళి 15 రి శ్రీకృష్ణుడు అష్టమి రోజు జన్మించాడని.. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కృష్ణాష్టమి జరుపుకుంటామనే విషయం అందరికీ తెలిసిందే. అయితే శ్రీకృష్ణుని జననం ఎలా జరిగింది, ఎలా గోకులానికి చేరుకుంటాడు వంటి విషయాలు తెలుసుకుందాం..: శ్రీకృష్ణుని జననం, జీవితం అన్నీ కూడా ఓ అద్భుతమే. యుగ యుగాలుగా, తరతరాలుగా శ్రీకృష్ణుడి జీవితం సమస్త మానవాళిని ఎంతో ప్రభావితం చేస్తోంది. అయితే.. ఉత్తరప్రదేశ్‌లోని మధురలో శ్రీకృష్ణుడు ( జన్మించినట్లు మన పురాణాలు చెబుతున్నాయి. వివరాల్లోకెళ్తే.. మధురలో ఉగ్రసేనుడు అనే యాదవ మహారాజు ఉండేవాడట. ఈ మహారాజుకి కంసుడు అనే కొడుకు, దేవకి అనే కూతురు ఉండేవారు. అయితే ఉగ్రసేనుడు వృద్ధుడు కావడం వల్ల అత్యాశపరుడు, పరమ రాక్షసుడు అయిన అతని కొడుకు కంసుడు తండ్రి అయిన ఉగ్రసేనుడిని కారాగారంలో పెట్టి అధికారాన్ని సొంతం చేసుకుంటాడు.

మరోవైపు కంసుడి చెల్లెలు అయిన దేవకి మరొక యాదవరాజైన వసుదేవుడిని వివాహం చేసుకుంటుంది. అయితే పెళ్లయిన తర్వాత కొత్త దంపతులను కంసుడు తన రథంలో తీసుకెళుతున్న సమయంలో ఆకాశవాణి భవిష్యత్తు పలుకుతుంది.

అదేమిటంటే.. ఓ కంసా! నీ చెల్లెలి వివాహం తర్వాత నీవు ఎంతో ఆనందంగా ఆమెను తీసుకువెళ్తున్నావు. కానీ నీ చెల్లెలికి పుట్టే 8వ సంతానం నిన్ను వధిస్తాడు. ఇదే నీ అంతం అని ఆకాశవాణి భవిష్యత్తు చెబుతుంది. ఇది విన్న కంసుడు ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చుతాడు. ఆహా.. ఆమె 8వ సంతానం వచ్చి నన్ను చంపుతుందా? నేను ఇప్పుడే ఆమెను చంపేస్తాను. ఆమె 8వ బిడ్డకు ఎలా జన్మనిస్తుందో చూస్తాను అంటూ హూంకరిస్తాడు. అంతటితో ఆగకుండా అక్కడే ఉన్న కత్తి తీసి తన చెల్లెలు అయిన దేవకి తల నరకబోతాడు. అప్పుడు దేవకి భర్త, కొత్త పెళ్లి కొడుకు అయిన వసుదేవుడు దయచేసి ఆమె ప్రాణం తీయకు.. మా 8వ సంతానమే కదా నిన్ను చంపుతుంది అనుకునేది. కాబట్టి నేను మాకు పుట్టిన పిల్లలు అందరికనీ నీకిస్తాను. నువ్వు వాళ్లిని చంపవచ్చు.. కానీ నా భార్య అయిన దేవకిని వదిలిపెట్టు అని కంసుడిని వేడుకుంటాడు. అయితే కంసుడు తన చెల్లెల్ని, బావ అయిన వసుదేవుడిని చంపకుండా తన ప్రాణం మీద ఉన్న తీపితో వాళ్లను గృహనిర్బంధంలో ఉంచుతాడు. అంతే కాకుండా వాళ్లను అనుక్షణం గమనించడానికి కాపలా కూడా ఉంచుతాడు.

కొన్ని రోజుల తర్వాత మొదటి బిడ్డ పుట్టగానే కాపలా ఉండేవాళ్లు ఈ విషయాన్ని కంసుడికి చేరవేస్తారు. వెంటనే కంసుడు వస్తాడు. ఆయన రాగానే దేవకీ వసుదేవులు ఈ బిడ్డను వదిలేయ్.. 8వ బిడ్డ కదా నిన్ను చంపేది అని ప్రాధేయపడతారు. కానీ కంసుడు కనికరించకుండా బిడ్డను చంపుతాడు. ఇలా ప్రతీ సారీ పుట్టిన బిడ్డలను చంపేస్తాడు. దేవకీ వసుదేవులు ఎంత ప్రాధేయపడిని వినడు. ఈ క్రమంలో దేవకి వసుదేవులకు బహుళ పక్షం అష్టమి రోజు భారీ ఉరుములతో కూడిన వర్షం పడుతున్న సమయంలో 8వ బిడ్డ పుడతాడు. ఆ రాత్రి సమయంలో ఒక అద్భుతం జరుగుతుంది. దేవకీ వసుదేవులు బంధీలుగా ఉన్న కారాగారం తలుపులు వాటంతటవే తెరుచుకుంటాయి. కాపలా ఉండే వాళ్లు అందరూ నిద్రలోకి జారుకుని ఉంటారు. వసుదేవుడి సంకెళ్లు సైతం తెగిపోతాయి. ఆ క్షణంలో దేవకి వసుదేవుడు ఇదంతా దైవలీలగా భావిస్తారు. వెంటనే వసుదేవుడు బిడ్డను ఎత్తుకుని యమునా నదివైపు నడుస్తాడు. ఆ ప్రాంతమంతా వరద నీటితో మునిగి ఉన్నా ఆశ్చర్యకరంగా వసుదేవుడు నదిని దాటే మార్గం మాత్రం స్పష్టంగా తెరుచుకునే ఉంటుంది.

అలా నదిని దాటిన వసుదేవుడు నంద, యశోదల ఇంటికి వెళ్తాడు. యశోద కూడా ఆ సమయంలోనే ఒక ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది కష్టమైన ప్రసవం కావడంతో యశోద స్పృహలో ఉండదు. అప్పుడు వసుదేవుడు ఆ ఆడపిల్ల స్థానంలో తనకు జన్మించిన 8వ బిడ్డ (శ్రీకృష్ణుడు)ను ఉంచి, ఆ ఆడబిడ్డను తీసుకుని తిరిగి కారాగారానికి చేరుకుంటాడు. అప్పుడు ఆ ఆడబిడ్డ ఏడుస్తుంది. నిద్రపోతున్న కాపలావాళ్లు లేచి కంసుడికి ఈ వార్త చేరవేస్తారు. అప్పుడు కంసుడు అనుమానంతో కాపలావాళ్లను గట్టిగా ప్రశ్నించగా వాళ్లు భయపడి పుట్టింది ఆడబిడ్డేనని.. అబద్ధం చెబుతారు.

అప్పుడు దేవకీ వసుదేవులు.. పుట్టింది ఆడబిడ్డ నన్ను చంపలేదు.. మగ బిడ్డ అయి ఉంటే చంపేవాడేమో.. ఈ ఆడబిడ్డను వదిలిపెట్టు అని కంసుడిని వేడుకుంటారు. అయినా కంసుడు కనికరించడు. ఆ ఆడబిడ్డ నేలకేసి కొట్టబోతాడు. అప్పుడు కంసుడి చేతి నుంచి బిడ్డ జారిపోయి బయటికెళ్లి పడుతుంది. అప్పుడు ఆ బిడ్డ నిన్ను చంపేవాడు ఎక్కడో ఉన్నాడు అని చెప్పి వెంటనే మాయమవుతుంది. కంసుడికి ఏమీ అర్థంకాక అంతా వెతుకుతాడు. అయినా ఫలితం ఉండదు.

హిందూ సంప్రదాయంలో ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి లేదా కృష్ణాష్టమి పండుగను వేడుకగా జరుపుకుంటారు. సాధారణంగా ఈ పండుగను శ్రావణ మాసం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. అయితే ఈ ఏడాది జన్మాష్టమి : ప్రతియేటా శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా జన్మాష్టమి (%ూతీఱ ఖతీఱంష్ట్రఱ జీఱఅఝంష్ట్రఝఎఱ%) పండుగను జరుపుకుంటాం. సృష్టి స్థితి కారుడైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమి లేదా శ్రీకృష్ణ జన్మాష్టమి (%జీఱఅఝంష్ట్రఝఎఱ%) లేదా గోకులషాష్టమి అని కూడా అంటారు. శ్రీకృష్ణుడు శ్రావణ బహుళ అష్టమి రోజున రోహిణి నక్షత్రంలో (%=శీష్ట్రఱఅఱ చీఝఎంష్ట్రఝతీఝ%) జన్మించాడు. ఈ ఏడాది శ్రీకృష్ణ జన్మాష్టమి (%ూతీఱ ఖతీఱంష్ట్రఱ జీఱఅఝంష్ట్రఝఎఱ% 2025) పండుగను 2025 ఆగస్టు 16వ తేదీన ఘనంగా జరుపుకోనున్నారు. హిందు క్యాలెండర్ ప్రకారం.. అష్టమి (%ూంష్ట్రఝఎఱ%) తిథి ఆగస్టు 15వ తేదీ రాత్రి 11.49 గంటలకు ప్రారంభమవుతుంది. ఆగస్టు 16వ తేదీ రాత్రి 9.34 గంటలకు ముగుస్తుంది. అలాగే.. ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు అమృతసిద్ధి, సర్వార్థసిద్ధి వంటి అద్భుతమైన యోగాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈసారి శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు భరణి, కృత్తిక, రోహిణి నక్షత్రాల కలయిక కూడా ఉండటంతో ఈసారి పండుగకు మరింత విశిష్టత చేకూరింది. విష్ణుమూర్తి 10 అవతారాల్లో 8వ అవతారంగా, ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడిగా జన్మించాడని పురాణోక్తి. ప్రతి సంవతస్రం శ్రావణమాసం కృష్ణపక్షంలోని అష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో ఈ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. అయితే.. కొన్నిసార్లు అష్టమి తిథి మరియు రోహిణి నక్షత్రాల కలయిక ఒకేరోజు ఉండకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో ఉదయం తిథిని ప్రామాణికంగా తీసుకుని శ్రీకష్ణ జన్మాష్టమి పండుగను జరపుకోవచ్చని పండితులు చెబుతారు. కాబట్టి ఈసారి ఉదయ తిథి ప్రకారం ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగని జరుపుకోవాలి. అయితే ఈసారి రోహిణి నక్షత్రం ఆగస్టు 17వ తేదీ తెల్లవారుజామున 4:38 గంటల నుంచి



ప్రారంభమవుతుంది.శ్రీకృష్ణాష్టమి రోజు భక్తులు ఇళ్లను అందంగా అలంకరిస్తారు. పగలంతా ఉపవాసం ఉండి ఆలయాలకు వెళతారు. ఇక సాయంకాలం శ్రీకృష్ణుని పూజ చేస్తారు. శ్రావణమాసంలో లభించే పండ్లు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, మీగడ, మీగడ వంటి రుచికరమైన పదార్థాలు, వంటకాలు స్వామివారికి నైవేద్యంగా పెడతారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందంగా అలంకరించి, ఊయలలో పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, శ్రావ్యమైన కీర్తనలు పాడతారు. పురవీధుల్లో ఉట్లు కట్టి పోటీపడి కొడతారు. అందుకే ఈ కృష్ణాష్టమి పండుగని ఉట్ల పండుగ అని కూడా పిలుస్తారు.

# పుష్పగిరిపై వింత



జరిగిన కథ : మాళవరాజ్యం శత్రువుల వశమైంది. రాజైన ధర్మపాలుని ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు అదృష్టదీపుడు. గొల్లవారి వద్ద పెరిగినా, తన తెలివితేటలతో భారతావనిలోనే గొప్ప చక్రవర్తిగా పేరు గడించాడు. తన సోదరుణ్ని, తల్లిదండ్రులను కలుసుకునే క్రమంలో.. విదర్భ యువరాణిని గాంధర్వ వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పుష్పగిరిలో ఒక బ్రాహ్మణుని కలిశాడు. "అయ్యా! మాది కౌశాంబి. నేను మాళవ ప్రభువైన ధర్మపాలుని పురోహితుణ్ని. నేటికి సరిగ్గా పద్దెనిమిదేళ్ల కింద మా రాజ్యం శత్రువుల పరమైంది. మా రాజుగారు అప్పటినుంచి బందీగానే ఉన్నారు. మేమంతా పరదేశీయుల పాలనలో నానా అగచాట్లూ పడుతున్నాం. మీరు అచ్చంగా మా రాజుగారి పోలికలోనే ఉన్నారు. మీరెవరో తెలుసుకోవచ్చా?" అని ప్రశ్నించాడు బ్రాహ్మణుడు. అదృష్టదీపుడికి తానెవరో చక్కగా బోధపడింది. కానీ, ఆ విషయాన్ని బ్రాహ్మణుడితో పంచుకోలేదు. మాళవదేశం గురించి, ధర్మపాలునికి జరిగిన అన్యాయం గురించి మరికొన్ని ప్రశ్నలడిగి తెలుసుకున్నాడు.

**ఆ తరువాత బలభద్రుణ్ని దూరంగా తీసుకుపోయి..**

"మిత్రమా! అంగడివీధిలో నావంటి వాణ్ని చూశానని చెప్పావు. ఆరోజు సన్యాసి చెప్పిన జోస్యం ప్రకారం నాకు తమ్ముడు, తల్లిదండ్రులు ఉన్నారట. ఇప్పుడీ బ్రాహ్మణుడేమో మాళవ రాజ్యాధిపతి నా తండ్రి కావచ్చని చెబుతున్నాడు. ఈ మూడూ కలిపి చూస్తే.. అవన్నీ నిజాలేనని అనిపిస్తున్నది. పద.. నువ్వు ఇందాక చూసిన కుర్రవాడెవరో కనుక్కుందాం" అంటూ ముందుకు నడిచాడు. అంతకుముందు బండిమీద బందీగా రాజభటులు తీసుకువెళ్లిన కుర్రవాని పేరు హరిదత్తుడని తెలిసింది. పుష్పగిరి ప్రభువైన రాజవాహనుడి కుమార్తె ప్రియంవద అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక పోయినందువల్ల అతనికి ఉరిశిక్ష పడింది.

"ఎలాగైనా అతణ్ని రక్షించాలి. నేనిప్పుడే పోయి రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతానని మాటిచ్చి, అతణ్ని విడిపిస్తాను".. అన్నాడు అదృష్టదీపుడు.

"మిత్రమా! తొందరపడకు. ఆ రాకుమారి అడిగే ప్రశ్నలేమిటో తెలియకుండా ముందుగానే సవాలు స్వీకరించడం ప్రమాదం" చెప్పాడు బలభద్రుడు.

"నాకేమీ పరవాలేదు. ఎలాగైనా అతను బతికితే చాలు. మిత్రగుప్తుడనేవాడు రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతాడని, రాజుగారితో మాట్లాడేంత వరకూ ఉరిశిక్షను ఆపమని భటులతో చెప్పు. సమయం లేదు. పదపద" అంటూ.. మిత్రుణ్ని వధ్యశాలకు పంపాడు అదృష్టదీపుడు.

తాను నేరుగా రాజాస్థానానికి వెళ్లాడు. రాజవాహనునికి నమస్కరించి..

"అయ్యా! మాది కాశీపురం. నా పేరు మిత్రగుప్తుడు. నేను మీ కూతురు వేసిన ప్రశ్నలకు నెల రోజుల లోపుగా సమాధానాలు ఇస్తాను. కానీ, నాకోసం కాదు.. మీరు ఉరిశిక్ష వేసిన హరిదత్తుని కోసం ఆ సమాధానాలు చెప్పబోతున్నాను. దయచేసి శిక్ష రద్దు చేయండి. నేను జవాబులు ఇవ్వ లేకపోతే అతని బదులుగా నన్నే ఉరి తీయించవచ్చు" అన్నాడు అదృష్టదీపుడు.

అంతా విన్న రాజవాహనుడు విచారం వ్యక్తం చేశాడు.

"ఇప్పటికే హరిదత్తుని విషయంలోనే ప్రజలు నన్ను నానారకాలుగా నిందిస్తున్నారు. అయినా మా అమ్మాయి చేపట్టిన వ్రతం ప్రకారం సమాధానం చెబుతానని ముందుకువచ్చి, చెప్పలేకపోతే ఉరి తీయకతప్పదు. ఏది ఏమైనా నీకోసం అతని శిక్షను ఆపగలను. కానీ, విడుదల చేయలేను. నువ్వు సమాధానం చెప్పలేకపోతే నిన్ను, అతణ్ని కూడా శిక్షించాల్సి వస్తుంది" అని హెచ్చరించాడు.

దానికి అదృష్టదీపుడు అంగీకరించాడు. హరిదత్తునికి శిక్ష నిలిపేయాల్సిందిగా మహారాజు ఆజ్ఞాపత్రిక రాసిచ్చాడు. ఆ తరువాత.. "మహారాజా! మీ కుమార్తె అడగాలనుకున్న ప్రశ్నలేంటో తెలుసుకోవచ్చా?" అని అడిగాడు అదృష్టదీపుడు.

అప్పుడు రాజవాహనుడు ఆ ప్రశ్నల పత్రికను తెప్పించాడు. అందులో కొన్ని ప్రశ్నలు పద్యరూపంలో ఉన్నాయి. ఆ పద్యాల సారాంశమేమిటంటే.. 'భువనేశ్వరీ దేవికి ఎన్ని ముఖాలున్నాయి? ఆయా ముఖాలు ఏయే రంగుల్లో ఉంటాయి? ఆమె ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయంలో కనిపించే లిపి ఏమిటి?.. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిని రాకుమార్తె ప్రాణాధీశునిగా వరించాలి. చెప్పలేని వారికి మరణశిక్ష విధించాలి. ఇది భువనేశ్వరీ మాత ఆజ్ఞ'.. ఆ పత్రికను ఒకటికి రెండుసార్లు చదివి, తిరిగి మహారాజుకు ఇచ్చేశాడు అదృష్టదీపుడు. రాజాస్థానంనుంచి బయటపడి మిత్రుడు బలభద్రుణ్ని కలుసుకున్నాడు. అతనికి ఆ ప్రశ్నలు వివరించి చెప్పాడు.

"ఏమిటీ తలాతోకా లేని ప్రశ్నలు? ఆమె ఎక్కడో చూసిన భువనేశ్వరి ఆలయం మనకెలా తెలుస్తుంది? అందుకే తొందరవద్దని నేను ముందుగానే హెచ్చరించాను. నువ్వే వినలేదు. ఈ ప్రశ్నలకు ఎవడూ సమాధానం చెప్పలేడు. ఇప్పటికే ఎంతోమంది చెప్పలేక మరణించారని చెప్పుకొంటున్నారు. మిత్రమా! నువ్వు ఏమైపోతావోనని నాకు బెంగగా ఉంది" అన్నాడు బలభద్రుడు.

"మరేమీ పరవాలేదు. నాకింకా నెలరోజుల ఆయుర్దాయం ఉంది. అప్పటిలోగా మనం ఎలాగైనా ఆ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. అందుకోసం ప్రియంవదను రహస్యంగా అనుసరించాలి. నువ్వొక పనిచెయ్యి. ప్రియంవద పరిచారికలలో ఎవరితోనైనా ఎలాగో ఒకలా స్నేహం చేసుకో. ఆమె ద్వారా ప్రియంవద తరచుగా ఎక్కడెక్కడికి వెళ్తుందో, ఆమె అభిరుచులు ఎలాంటివో తెలుసుకో. వాటిని బట్టి మనకేమైనా ఆధారాలు దొరకవచ్చు" అని చెప్పాడు అదృష్టదీపుడు. అతను చెప్పినట్లుగానే ప్రియంవద చెలికత్తె అయిన కలహంసికతో పరిచయం పెంచుకున్నాడు బలభద్రుడు. ఆమె ద్వారా.. ప్రియంవద ప్రతి శుక్రవారం కేళీశైలానికి వెళ్తుందని తెలుసుకున్నాడు. ఎవరి కంటా పడకుండా ఆమెను అనుసరించి, అదృష్టదీపుడు కూడా పుష్పగిరి పట్టణానికి ఉత్తరదిక్కున ఉన్న కేళీశైలానికి వెళ్లాడు. ప్రియంవదతోపాటు అక్కడ పదిమంది పరిచారికలు ఉన్నారు. వారందరూ ఆ కొండకింది వరకూ ఆమెతో కలిసే వచ్చారు. కానీ, ఆ శిఖరంపైకి మాత్రం ప్రియంవద ఒంటరిగా వెళ్లింది. ఆమె పైకి వెళ్లడం చూసి, అదృష్టదీపుడు వేరే దిక్కునుంచి కొండ కొమ్ముపైకి వెళ్లి చూశాడు. అక్కడ ప్రియంవద కనిపించలేదు. ఎలా మాయమైందో అర్థంకాక అదృష్టదీపుడు తబ్బిబ్బు పడ్డాడు. తిరిగి కొండపాదం వద్ద ఉన్న పరిచారికల దగ్గరికి వచ్చాడు. అప్పటికి ప్రియంవద కొండపైనుంచి దిగివచ్చింది. ఆమె చేతిలో దేవీపూజ చేసిన పళ్లెం ఉంది. పరిచారికలు ఆ పళ్లేన్ని అందుకున్నారు. ఆ తరువాత

**వాళ్లందరూ పల్లకి ఎక్కి అక్కడినుంచి వెళ్లిపోయారు.**

అదృష్టదీపుడు మాత్రం అక్కడే ఉండిపోయాడు.

'కొండపైనే భువనేశ్వరీదేవి ఆలయం ఉండి ఉండాలి. ఎక్కడుందో కనిపెట్టాలి!' అనుకుంటూ అదృష్టదీపుడు మళ్లీ కొండపైకి వెళ్లాడు. సుమారుగా 6 కిలోమీటర్ల చుట్టుకొలతతో, సమచతురస్రంగా, ఎక్కడానికి అనువుగా ఉన్నది ఆ కొండ. అక్కడంతా తుప్పలే కానీ, దట్టమైన అడవి లేదు. ఎంతగా వెతికినా ఏమీ కనిపించలేదు.

చివరికి విరక్తి కలిగి కొండదిగి పట్టణంలోకి వెళ్లిపోయాడు. బలభద్రునితో అనేకరకాల ప్రశ్నలు అడిగించి, కలహంసిక నుంచి సమాధానాలు రాబట్టాడు. ఆమె మాటల్ని బట్టి.. ఆ కొండపైనే కీలకమైంది ఉన్నదని అదృష్టదీపునికి అర్థమైంది. కానీ, ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా ఉంది. పట్టుదలగా ప్రతిరోజూ వెళ్తూ.. అణువణువూ, ప్రతి పొదా గాలించసాగాడు. ఆ వెతుకులాటలోనే వారంరోజులు గడిచిపోయాయి. మళ్లీ శుక్రవారంనాడు ప్రియంవద కొండకు రానేవచ్చింది. అదృష్టదీపుడు ఆమెకు తెలియకుండా మరోసారి నీడలా అనుసరించాడు.

చేతిలో పూజాద్రవ్యాలున్న పళ్లెంతో కొండ ఎక్కుతున్న ప్రియంవద.. ఉన్నట్లుండి ఒకచోట గాలిలో గాలిలా కలిసిపోయింది. తాను చూస్తున్నది కలనో.. వైష్ణవమాయనో.. అదృష్టదీపునికి అర్థం కాలేదు. ప్రియంవద మాయమైనచోట గాలిలో చేతులతో కలయదిప్పి చూశాడు. అక్కడ మనుషుల తాలూకు స్పర్శ ఏమీ లేదు. కొండమీద అవే పాత తుప్పలు తప్ప, వెలుగునీడల్లో మార్పులు లేవు. జరిగిన దానికి విస్తుపోతూ చాలాసేపు ఒక పొదనీడలో కూర్చున్నాడు. చూస్తుండగానే ప్రియంవద ఎలా వెళ్లిందో.. అలాగే తిరిగి వచ్చింది. భూమ్యాకాశాల మధ్య ఏ ఆలంబన లేకుండా దేవతాస్త్రీ మాదిరిగా స్వేచ్ఛగా కొండ దిగివెళ్లడం ప్రారంభించింది. 'ఈ రహస్యం ఏమిటో ఛేదించిగానీ ఊళ్లోకి వెళ్లకూడదు' అని గట్టిగా తీర్మానించుకున్నాడు అదృష్టదీపుడు. చీకటిపడినా కొండ దిగకుండా గాలింపు కొనసాగించాడు. ఫలితం ఏమీ కనిపించలేదు. పొద్దుపోయిన తరువాత ఒకచోట ఉత్తరీయం పరుచుకుని, నిద్రకు ఉపక్రమించాడు. వెల్లకిలా పడుకుని, కండ్లు తెరిచి చూసేసరికి అల్లంత దూరాన జిగేల్మంటూ వెలుగులు విరజిమ్ముతున్న ఒక దివ్యదేవాలయం దర్శనమిచ్చింది. 'ఏమిటీ వింత?' అనుకుని, ఆశ్చర్యంతోలేచి కూర్చునేసరికి వెలుగులు లేవు.. ఆలయమూ లేదు.

'వట్టి భ్రాంతి కాబోలు!' అనుకుని మేను వాల్చేసరికి.. మళ్లీ ఆ దేవాలయం దర్శనమిచ్చింది. అలా మరో రెండుసార్లు అదేరకంగా పరీక్షించిన తరువాత.. కీలకం అంతా తన ఉత్తరీయం కిందనున్న గడ్డిమొక్కల్లో ఉన్నదని అర్థం చేసుకున్నాడు. ఉత్తరీయాన్ని జరుపుతూ దానికింద ఉన్న ఒక్కో మొక్కనూ తడిమి చూడటం మొదలుపెట్టాడు. కేవలం ఒక మొక్కను పట్టుకున్నప్పుడు మాత్రమే ఆ ఆలయం దర్శనమిస్తున్నదని గ్రహించాడు. తన మొలలో ఉన్న బాకును తీసి, ఆ మొక్కను మొదలంటా కోసి చేతిలో పట్టుకున్నాడు. ఆ సమయంలో అతని కుడికన్ను, కుడిభుజం, కుడితొడ అదరసాగాయి. ఆ శుభసూచకాలను కనిపెట్టి, సంతోషంతో తనముందు కనిపిస్తున్న ఆలయంలోకి ప్రవేశించాడు. రత్నకాంతులతో ధగధగలాడుతున్న ఆలయ ద్వారానికి రెండువైపులా ద్వారపాలకుల విగ్రహాలున్నాయి. అతను ఆ విగ్రహాలను చూసి, నిజమైన స్త్రీలేమోనని భ్రమపడ్డాడు. కాదని తెలుసుకుని, చుట్టూ పరికిస్తూ లోపల అడుగుపెట్టాడు. మణిస్తంభాలతో ప్రకాశిస్తున్న ఆ మందిరాన్ని చూడగానే దిగ్భ్రమ కలిగింది. అందులో అనేక గదులు ఉన్నాయి. అవన్నీ రత్నాలు పొదిగిన తలుపులతో మూసి ఉన్నాయి. వాటిలోని వింతలు కనిపెట్టాలని సాహసంతో ఒక తలుపు తెరిచి చూశాడు. ఒక్కసారిగా కండ్లు మిరుమిట్లు గొలిపాయి. పెద్ద ఉసిరికాయలంత వజ్రాలు గుట్టలు పోసి ఉన్నాయి. దోసెడు వజ్రాలు తీసి ఉత్తరీయంలో మూటగట్టుకున్నాడు. మరోగది తలుపు తీసేసరికి వైడూర్యాలు కనిపించాయి. ఇక వరుసగా ప్రతిగదిలో రత్నాలు, బంగారు నాణేలు.. ఇలా వరుసగా నవనిధులూ అతనికి దొరికాయి. ఆ విశేషాలన్నీ చూసుకుంటూ మందిరంలో తిరుగుతుండగా.. ఒక మూలన మెట్లు కనిపించాయి. వాటిని అనుసరించి పైకి వెళ్లాడు. మామూలు కండ్లు చూడలేనంత గొప్ప వెలుగు తప్ప అక్కడేమీ లేదు. కొంతసేపు కండ్లు మూసుకుని, నిదానంగా తెరిచేసరికి.. వెలుగంతా పోయి, తేటతెల్లంగా కనిపించ సాగింది. అక్కడి గోడలలో రత్నాలు పొదిగి ఉన్నాయి. నేలపై రత్నకంబళి పరిచి ఉంది. దూరంగా ఒక బంగారు శక్తి విగ్రహం కనిపించింది. రెండుచేతులు, మూడుతలలు గల ఆ శక్తి విగ్రహం భయం గొలిపేలా ఉంది.

పెరుగుతున్న గుండెవేగాన్ని ఎలాగో అణుచుకుంటూ ఆ విగ్రహాన్ని పరీక్షించి చూడగా, దాని వెనుక మళ్లీ మెట్ల మార్గం కనిపించింది. ఆ మెట్లెక్కి పైకి వెళ్లగా దేవీ సన్నిధానం గోచరించింది. ఐదు వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతోనూ, పది చేతులతోనూ.. అఖిల భువనాలనూ కాచి రక్షించగల తేజస్సుతోనూ ఒప్పుతున్న ఆ మహాదేవీ పీఠంపైన.. 'భువనేశ్వరీ మాత' అని రాసి ఉంది. ఆమె వెనుకగోడ మీద.. 'ఎవరికీ చేజిక్కని ఔషధ తీగను చేతపట్టుకుని ఎవడు ఈ ఆలయ ప్రవేశం చేస్తాడో.. అతనే ఇక్కడున్న నిధులన్నిటికీ అధికారి అవుతాడు. నా ప్రియభక్తురాలైన ప్రియంవదకు భర్త అవుతాడు' అని అర్థం వచ్చే పద్యం రాసి ఉంది.

**దానిని చూసి..**

'అయ్యయ్యో! నేను ఈ కష్టాలన్నీ పడింది హరిదత్తుని కోసమే కానీ, నాకోసం కాదు కదా! అతను వలచిన ప్రియంవదను నేనెలా చేపట్టగలను?! సరే! ముందు అతని ప్రాణాలు రక్షించగలిగితే.. ఆ పై సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు' అనుకున్నాడు అదృష్టదీపుడు.

ముందుగా భువనేశ్వరీదేవిని అర్చించాలనే సంకల్పంతో తాను తెచ్చిన ఔషధ తీగను పరాకుగా కిందపెట్టి, ఆమె ఎదుట సాష్టాంగ నమస్కారం చేశాడు. కొంతసేపు భక్తిపూర్వకంగా ధ్యానం చేసి, కండ్లు తెరిచి చూసేసరికి అక్కడ దేవీ ఆలయం లేదు. పచ్చికలు, తుప్పలు, శిలలు తప్ప.. మరేమీ లేవు.

# విక్రమార్కుని మనుమడు

**మణిసిద్ధుడు అనే యతి కాశీయాత్ర చేయాలనుకున్నాడు. యాత్రలకు ఒంటరిగా వెళ్లకూడదనే నియమాన్ని అనుసరించి, తోడుగా రమ్మని గోపాలుణ్ని కోరాడు. అయితే తనకు కథలంటే ఇష్టమని, దారిమధ్యలో కనిపించిన విశేషాలన్నీ చెబితే తప్ప.. తాను రానని మెలిక పెట్టాడు గోపాలుడు. మణిసిద్ధుని వద్ద ఒక మణి ఉంది. ఆ మణిసాయంతో వాళ్లిద్దరూ చెప్పుకొన్న కథలే కాశీమజిలీలు. వీటిని 1930వ దశకంలో మధిర సుబ్బన్నదీక్షిత కవి రచించారు. ఉజ్జయినీ నగరం వెలాతెలా పోతున్నది. విక్రమార్క చక్రవర్తి రెండువేల సంవత్సరాలు ప్రజారంజకంగా పాలించి, ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించడానికి వెళ్లిపోయాడు. అతని కొడుకైన కీర్తికేతునికి పట్టాభిషేకం జరిగింది. కీర్తికేతుడు రాజ్యానికి వస్తూనే మంత్రులను పిలిచి..**



"కోశాగారంలో నిల్వలెంత ఉన్నాయి?" అని ఆరాతీశాడు.

"మహా అయితే ఓ పదిరోజుల ఖర్చులకు సరిపోతాయి మహారాజా!" అన్నారు వారు.

"ఇంత విశాలమైన రాజ్యంలో ఓ ఏడాదికి కూడా ఆదాయ నిల్వలు లేవా!? ఇదెక్కడి విడ్డూరం?!" అని విస్తుపోయాడు కీర్తికేతుడు.

"మహారాజా! తమ తండ్రిగారు జగద్విఖ్యాతులైన చక్రవర్తి అనే మాట నిజమే. రాజ్యం మాత్రం చాలా చిన్నదే! ఇదిగో ఈ పటం చూడండి. మనదేశం ఇంత మాత్రమే! విక్రమార్కుల వారెప్పుడూ దండయాత్రలు చేసి, ఇతర రాజ్యాలను ఆక్రమించలేదు. ఒకవేళ యుద్ధాలు సంభవించినా.. గెలిచిన రాజ్యాలను ఆయా రాజ్యాల వారసులకే తిరిగి ఇచ్చేసేవారు" అని వివరించారు మంత్రులు.

"పోనీలెండి ఈ కాస్తయినా మిగిల్చారు. ఇందులో వ్యవసాయ భూములపై పన్ను రాబడి ఉండాలి కదా!. ఇతర పన్నులు కూడా వేస్తారు కదా! అవన్నీ ఏమైపోయినట్లు?!" అడిగాడు కీర్తికేతుడు దేశపటాన్ని చూపిస్తూ.

**అందుకు మంత్రులు..**

"మహారాజా! దేవబ్రాహ్మణ మాన్యాలపై పన్నులు లేవు. అవి రెండూ తీసేయగా పన్నులు వసూలయ్యే భూమి అతి స్వల్పం. ఆ ఆదాయం కూడా దానధర్మాలకు, సత్రాల నిర్వహణకు బొటాబొటిగా సరిపోతుంది. ఇక పై ఖర్చులన్నీ మన దివాణం నుంచి వెళ్లాల్సినవే కదా!" అని వివరించారు.

"ఇలా అయితే ఈ రాజ్యాన్ని పాలించడానికి కావాల్సిన సంపదంతా ఎక్కడినుంచి వస్తుంది?".

"విక్రమార్కుల వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు ఆకాశం నుంచి ధనం కురిసేది. ఆ ధనాన్ని నిల్వపెట్టుకోవడం వారికెప్పుడూ అలవాటు లేదు మహారాజా!".

**కీర్తికేతుడు ఆ మాటలకు చిరాకు పడ్డాడు.**

"ఆహా! చాలు చాలు. ఈ భరతఖండాన్ని ఏలిన చక్రవర్తులలో తనంతటివాడు తానని పేరుపడిన విక్రమార్కులవారు ఆఖరికి.. కొడుక్కు మిగిల్చింది ఇదన్నమాట. ఆయనకేమో కీర్తికావాలి.. మిగిలినవాళ్లు మట్టి తిని బతకాలి కాబోలు. ఆయనగారు ఎడాపెడా దానధర్మాలు చేసి యాచకులను పెంచాడు కానీ, యాచకులే లేకుండా చేయగలిగాడా?! సరిసరి.. ఇకనుంచి రాజ్యంలో కొత్త శాసనాలు అమలులోకి వస్తాయి" అని ప్రకటించాడు. ఆనాటినుంచి రాజ్యంలో దేవమాన్యాలు రద్దయ్యాయి. దీపారాధనలకు చమురు కొనడానికి కూడా ఆదాయాలు సరిపోక చాలా గుళ్లలో గబ్బిలాలు ఎగరసాగాయి. అగ్రహారాలపై కవిపండితుల హక్కుభుక్తాలు వెనక్కి వెళ్లిపోయాయి. సత్రాలు మూతపడ్డాయి. దానమిచ్చేవాడు, పుచ్చుకునేవాడు ఇద్దరూ పన్ను చెల్లింపుదారులే అయ్యారు. రాజ్యంలో జరుగుతున్న ఈ అవకతవకలన్నీ పట్టపురాణి చారుమతి చెవిన పడ్డాయి. ఒకనాడామె రాజును చేరవచ్చి..

"ప్రభూ! సిరులు పాదరసం లాంటివి. పట్టబోతే చెల్లాచెదురుగా ఎటుపోతాయో చెప్పలేం. యౌవనం ప్రవాహవేగం కలది. జీవితం క్షణభంగురం అని తెలుసుకుని, దానధర్మాలు చేయనివాడు స్వర్గద్వారాలను చేరుకోలేడు. పైగా ముదిమి వయసులో అనేక రోగాలపాలై నరకాన్ని అనుభవించి, మరణిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. అందులోనూ విక్రమార్కుని వంటి ధర్మాత్ముని కడుపున పుట్టి మీరింత పిసినిగొట్టుగా మారడం ఎందుకు?" అని హితబోధ చేసింది. కీర్తికేతుడు ఆమెవంక చిరాకుగా చూశాడు.

"ఆదాయం లేని రాజ్యాన్ని పాలించడం ఎంత కష్టమో నీకు తెలుసా?!" అని తీవ్రంగా ప్రశ్నించాడు.

"ధనానికి మీకు లోటేముంది ప్రభూ! మీ తండ్రిగారు మీతో చెప్పని రహస్యం ఒకటి ఉంది. మన పెరటిలో కల్పవృక్షం ఉంది. మీ కుమారుని తరం వరకు ఆ కల్పవృక్షం మనకు కావాల్సినవన్నీ సమకూరుస్తుందని దేవేంద్రుడు వరమిచ్చాడట" అని చెప్పిందామె. ఆమె మాటలతో కీర్తికేతుని కన్నులు విప్పారాయి.

"ఇకనైనా మీ తండ్రితాతలు ఆచరించిన సంప్రదాయాలను మీరూ కొనసాగించండి ప్రభూ!" అన్నది రాణి వేడుకోలుగా. కానీ, కీర్తికేతుడు ఆమె మాటలు తోసిపుచ్చాడు.

"కల్పవృక్షం ఉన్నది.. దేశంలో ముష్టివాళ్లను పెంచి పోషించడానికా?! దానితో చాలా పనులున్నాయి. సైన్యాన్ని అభివృద్ధి పరచాలి. దండయాత్రలు నిర్వహించి, దేశాన్ని పెంచుకోవాలి. ఇవన్నీ నీకు చెప్పినా అర్థం కావు. మాట్లాడకుండా ఊరుకో" అన్నాడు. చారుమతి చేసేదేమీ లేక కన్నీరు నింపుకొన్నది.

కీర్తికేతునికి పదహారేళ్ల వయసున్న ఓ కుమారుడున్నాడు.. అతని పేరు విజయభాస్కరుడు. వయసులో చిన్నవాడైనా తాతకంటే దయామయుడు. అడిగినవారికి లేదనకుండా దానమివ్వడంలో ఆయనను కూడా మించిపోయాడు. తండ్రికి తెలియకుండా రోజూ ఖజానా నుంచి కొంత ధనం తీసుకుపోయి, దారిలో కనిపించే పేదసాదలకు పంచిపెడుతుండే వాడు. మొదట్లో ఆటగా మొదలైన ఆ అలవాటు ఆ కుర్రవాడికి క్రమంగా వ్యసనంగా మారిపోయింది. కోశాగారంలో పెద్దయెత్తున ధనం మాయమవ్వడం కీర్తికేతుని దృష్టికి వచ్చింది. అధికారులను పిలిచి విచారించగా.. దానికి కారణం తన కుమారుడే అని తెలిసింది.

"యువరాజు నుంచి ఎవరెవరు దానాలు తీసుకున్నారో వాళ్లందరినీ ఖైదు చేయండి" అని ఆజ్ఞాపించాడు. 'చిత్తం ప్రభూ!' అంటూ ఆ భటులు వెళ్లిన కొద్దిసేపటికే మరికొందరు వచ్చి.. అతనికో దుర్వార్త చెవిన వేశారు.

"యువరాజుల వారు ఇందాకా కల్పవృక్షం వద్దకు వెళ్లారు మహారాజా! తాను బతికి ఉన్నంతకాలం ధర్మపరులైన వారిని సేవించి, స్వర్గానికి తిరిగివెళ్లమని వృక్షదేవతను ప్రార్థించారు. చూస్తుండగానే కల్పవృక్షం ఆకాశానికి ఎగిరిపోయింది. చిన్నవేరు ముక్కకూడా మిగలకుండా పెద్ద గొయ్యి మాత్రమే మిగిలింది" అని చెప్పారు. ఆ వార్త వింటూనే కీర్తికేతుడు కుప్పకూలిపోయాడు. తన ఆశలన్నీ ఆవిరి చేసిన కొడుకుపైన, అతణ్ని అలా తయారుచేసిన భార్యపైనా విపరీతమైన క్రోధం కలిగింది. ఆ ఆవేశంలో..

"తల్లీ కొడుకులిద్దరినీ దూరంగా అడవిలోకి తీసుకుపోయి వధించండి. వాళ్లిద్దరి నెత్తురంటిన కత్తి చూసేవరకూ నాకు శాంతిలేదు" అని భటులను ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞను అతిక్రమించే అవకాశం లేదు కనుక, భటులు వాళ్లిద్దరినీ బంధించారు. దూరాన ఉన్న అడవిలోకి తీసుకువెళ్లి, వధ్యశిలపైకి చేర్చారు. "మహారాణీ! మా ఉద్యోగధర్మం నిర్వర్తిస్తున్నాం. మమ్మల్ని మన్నించడమ్మా!" అని వేడుకున్నారు.

"నాయనా! దయచేసి నా కొడుకుకంటే ముందుగా నన్ను వధించండి" అని కోరుకుంది మహారాణి.. తల్లిమనసు కావడం మూలాన. "ఎందుకమ్మా! నేను మాత్రం నీ మరణాన్ని తట్టుకోగలనా? మనకు ఆయువుంటే ఈ కత్తి మనల్నేమీ చేయలేదు" అని ఊరడించబోయాడు విజయభాస్కరుడు. అతడి మాటలు నిజం చేస్తూ సరిగ్గా ఆ సమయంలోనే అక్కడికో సింహం వచ్చింది. సైనికులపై పడి బీభత్సం సృష్టించసాగింది. విజయభాస్కరుడు కట్టుతాళ్లు తెంచుకునే లోపల సైనికులందరినీ చంపి ఎటో వెళ్లిపోయింది సింహం. ఇటువంటి సన్నివేశాలు చూసినప్పుడే 'దైవఘటన' అంటుంటారు పెద్దవాళ్లు. చంపడానికి వచ్చినవాళ్లంతా చంపబడ్డారు. చనిపోవాల్సిన వాళ్లిద్దరూ బతికారు. విజయభాస్కరుడు తన తల్లిని తీసుకుని, తమను నరకడానికి సైనికులు తెచ్చిన కత్తిని ధరించి.. ఆ అడవినుంచి బయలుదేరాడు. ఉజ్జయినికి పెడగా తల్లీకొడుకులిద్దరూ చాలాదూరం నడిచారు. ఎండ కన్నెరుగని సుకుమారి కావడంతో మహారాణికి ఎక్కువదూరం నడిచేసరికి కాళ్లు బొబ్బలెక్కాయి.

"నాయనా! ఇక నాకు నడిచే ఓపిక లేదు. నన్నిక్కడే వదిలేసి, చీకటి పడేలోపుగా నువ్వు ఏదైనా సురక్షితమైన ప్రాంతానికి చేరుకో" అని ఎంతగానో చెప్పి చూసింది.

విజయభాస్కరుడు ససేమిరా అంగీకరించలేదు.

"ఆయువున్నంత వరకు అడవిలో ఉన్నా, నగరంలో ఉన్నా ఒకటే. ప్రాణభయంతో తల్లిని నట్టడవిలో విడిచిపెట్టి చరిత్రహీనుణ్ని కాలేను" అన్నాడు. తల్లికోసం కొన్ని పళ్లు, దుంపలు, మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. ఒక పొదరింటికి సమీపంలో కొంతచోటు శుభ్రంచేసి, తల్లిని నిద్రించమని తాను కాపలా కూర్చున్నాడు. చీకటి దట్టమైంది. సుమారుగా అర్ధరాత్రి కావస్తుండగా అక్కడ మనుషుల అలికిడి వినిపించింది. వాళ్లిద్దరూ ఉన్న పొదరింటికి అవతలి వైపున నలుగురు దొంగల గుంపు ఒకటి వచ్చింది. వాళ్లో పన్నెండేళ్ల బాలికను ఒక బుట్టలో పెట్టుకుని తీసుకువచ్చారు. కాగడాల వెలుతురులో ఆ పొదరింటి మాటున ఉన్న ఒక తలుపు తెరుచుకుని, వాళ్లంతా లోనికి వెళ్లడం విజయభాస్కరుడు గమనిస్తూనే ఉన్నాడు. దాదాపు ఒక ఘడియ తరువాత ఆ దొంగలు బయటికి వచ్చారు.

"ఒరేయ్! రేపు పౌర్ణమి. ఆ చిన్నదాన్ని రేపే అమ్మవారికి బలివ్వాలి. రేపు చీకటిపడే సమయానికి తిరిగి వద్దాం" అన్నాడు దొంగల నాయకుడు. "సరే దొరా!" అంటూ దొంగలందరూ ఎక్కడి వాళ్లక్కడికి వెళ్లిపోయారు. అంతా సద్దుమణిగిందని అనుకున్న తరువాత విజయభాస్కరుడు మెల్లిగా ఆ పొదరింటి తలుపు తెరిచాడు. అదో భూగృహం. లోపలికి మెట్లున్నాయి. చీకటిలో తడుముకుంటూ లోపలికి వెళ్లిన తరువాత అనేక గదులున్నాయి. మణులు వెలుగుతున్నాయి. ఆ వెలుగులో అపార ధనరాశులు కనిపించాయి. ఓ పక్కగా ఇందాక తెచ్చిన అమ్మాయి కట్టిపడవేసి ఉంది. ఆ గదులకు మధ్యలో ఒక ఎత్తయిన వేదికమీద కాళికాదేవి దర్శనమిచ్చింది. రక్తం కారుతున్న నాలుక బయటికి చాపి, ఎర్రటి కన్నులు విప్పార్చి చూస్తూ భయం గొలిపేలా ఉన్నది దేవత. విజయభాస్కరుడు అమ్మవారి ముందుకు వెళ్లాడు.

"నువ్వు బిడ్డల్ని కన్న తల్లివా? ఎందుకు వేశావమ్మా ఈ వేషం?! నీ బిడ్డలు తప్పు చేస్తుంటే వద్దని వారించాల్సింది పోయి, మరింత ప్రోత్సహిస్తున్నావా? నీకింత రక్తదాహమేంటి?!" అని దేవతను ప్రశ్నించాడు. అంతలోనే ఒక నిర్ణయానికి వచ్చి.. "నువ్వంటూ లేకపోతే తప్ప.. ఈ బలులు ఆగవు" అంటూ సర్రున కత్తి దూశాడు. అప్పుడు విగ్రహం నుంచి మాటలు వినిపించాయి.

"ఆగు కుమారా! దేవతాద్రోహానికి ఒడిగట్టకు. నువ్వు చెప్పినట్లే ఇకనుంచి నేను బలులు అంగీకరించను. కేవలం కందమూలాలు మాత్రమే ఆరగిస్తాను. నన్ను రక్షించు" అన్నది కాళికాదేవి.

ఆ మాటలతో విజయభాస్కరుడు కరవాలాన్ని పక్కన పెట్టాడు.

# సాయి సందేశం 'సబ్‌కా మాలిక్ ఏక్'

**సబ్‌కా మాలిక్ ఏక్ అన్న సందేశంతో యావత్ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన సాయి భగవాన్ మందిరం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా షిర్డిలో ఉంది. ఫకీర్ అవతారంలో అనేక మహిమలు ప్రదర్శించిన సాయినాథుడు ఇప్పటికీ సమాధి నుంచే భక్తులకు అభయమిస్తాడని అసంఖ్యాక సాయి భక్తుల నమ్మకం. సాయి మందిరాన్ని దర్శించుకునేందుకు రోజు వేలాది భక్తులు షిర్డికి వస్తుంటారు.**



**శ్రద్ధ, సబూరి ..** శ్రద్ధ అంటే విశ్వాసం, భక్తి, సబూరి అంటే ఓర్పు, సాధన సందేశాలతో మానవాళికి అమూల్యమైన శాంతి సందేశాన్ని ఇచ్చారు. సాయినాథుడు ఎక్కడ జన్మించారు అన్న అంశంపై వేర్వేరు వాదనలు ఉన్నాయి. అహ్మద్‌నగర్ జిల్లాలోనే 19 శతాబ్దంలో జన్మించినట్టు కొందరు పర్భానీ జిల్లాలో జన్మించినట్టు మరికొందరు పేర్కొంటారు. అయితే ఈ వాదనలను పక్కనబెడితే హిందూ, ముస్లింల మధ్య సఖ్యతకు కృషి చేసిన మహనీయుల్లో ఆయన అగ్రగణ్యుడు.

షిర్డిలోని పాత మసీదు మందిరాన్నే తన నివాసంగా చేసుకొని మత సామరస్యత కోసం శ్రమించారు. ఇప్పుడు ఆ మందిరాన్ని ద్వారకామాయిగా పిలుస్తున్నారు. సమాధి మందిరం పక్కన ఉన్న గురుస్థానంలో ఆయన కూర్చొని ఉండేవారు. తొలిసారిగా 1854లో బాలసాయిని వీక్షించిన గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ ధ్యానంలో ఉండే సాయిని అనేక ప్రశ్నలు అడిగేవారు. అనంతరం ఆయన కొంతకాలం కనిపించలేదు.

**ఆవో సాయి..** షిర్డి గ్రామంలోని ఖండోబా మందిరంలో మహల్సాపతి పూజరిగా ఉండేవారు. ఒకసారి సాయి ఆ గ్రామంలోకి తిరిగి ప్రవేశించారు. ఆయనను చూసిన మహల్సాపతి ఆవో సాయి అని ఆహ్వానించారు. దీంతో ఆయన నామం సాయిగా స్థిరపడింది. భగవంతునికి ఎలాంటి పేర్లు ఉండవు. భక్తులు ఏ పేరుతో పిలిస్తే పలుకుతారు అదే రీతిలో సాయిబాబాగా ప్రఖ్యాతిచెందారు. సాయి మహిమలను వీక్షించిన అనేక మంది ఆయన శిష్యులుగా మారారు. మహల్సాపతి, శ్యామ, హరి సీతారాం, దామోదర్... తదితరులు ఆయన శిష్యగణంలో ఉండేవారు. స్వామివారి మహిమలు దేశమంతటా వ్యాపించడంతో అనేకమంది భక్తులు షిర్డికి రావడం ప్రారంభించారు. 1918లో ఆయన సమాధి చెందారు. అయితే సమాధి నుంచే భక్తులను అభయమిస్తుంటాను అన్న ఆయన దివ్య వ్యాఖ్యల ఫలితంగా షిర్డిక్షేత్రం భక్తజన క్షేత్రంగా మారిపోయింది.




**సమాధిమందిర నిర్మాణం:** బాబా భక్తులలో నాగ్‌పూర్‌కు చెందిన గోపాల్‌రావు బూటి ఒకరు. ఆయన కలలో స్వామి కనిపించి తనకు సమాధి మందిరాన్ని నిర్మించమని కోరారు. దీంతో బూటి ఆయనకు మందిరాన్ని నిర్మించారు. అదే మనం నేడు చూస్తున్న సమాధి మందిరం. షిర్డి ప్రవేశమే అన్ని పాపాలకు పరిహారం అన్న బాబా సూక్తికి అనుగుణంగా రోజు వేల మంది భక్తులు సాయి సన్నిధానానికి వస్తుంటారు. మందిర ప్రవేశంతోనే స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని వీక్షిస్తూ దివ్యానుభూతి చెందుతారు. ద్వారకామాయితో పాటు చావడి, గురుస్థానం, నందదీప్, లెండి గార్డెన్స్... తదితర ప్రాంతాలను మనం చూడవచ్చు. ఈ ప్రదేశాల్లో సాయి నడియాడిన అంశం మనకు గుర్తుకు వస్తే మనస్సులో ఆధ్యాత్మిక భావన అలముకుంటుంది. సాయి సంస్థాన్ వారు బాబా వస్తువులతో ప్రత్యేకంగా ఒక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వీటిని కూడా వీక్షించవచ్చు.

**వసతి సౌకర్యం ...**

సంస్థాన్ వారు అనేక వసతి సముదాయాలను నిర్వహిస్తున్నారు. వీటిని ఆన్‌లైన్ ద్వారా ముందుగానే రిజర్వ్ చేసుకోవచ్చు,

ప్రైవేటు వసతి గృహాలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు వారి ఆర్థిక స్థోమతకు తగినట్టుగా గదులను తీసుకోవచ్చు.

**ఎలా చేరుకోవచ్చు ..**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి షిర్డికి రైలు, బస్సు సౌకర్యముంది.

హైదరాబాద్ నుంచి అజంతా ఎక్స్‌ప్రెస్, సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి.

అజంతా ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లేవారు నాగర్‌సోల్ స్టేషన్‌లో దిగాలి. అక్కడ నుంచి షిర్డికి అనేక వాహనాలు ఉంటాయి.

సాయినగర్ ఎక్స్‌ప్రెస్‌లో వెళితే నేరుగా షిర్డి చేరుకోవచ్చు.

షిర్డి సమీపంలో విమానాశ్రయాన్ని నిర్మించారు. ఇప్పటికే పలు విమాన కంపెనీలు సర్వీసులను అందిస్తున్నాయి.

ఔరంగాబాద్ విమానాశ్రయంలో దిగి వాహనాల ద్వారా షిర్డి చేరుకోవచ్చు.

# రాముడు నడయాడిన 'రామతీర్థం'



**భక్తుల కొంగు బంగారంగా.. మెట్ట ప్రాంత ఆరాధ్య దైవంగా.. పతిభక్తికి ప్రతిరూపంగా.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా.. అంటరానితనం నిర్మూలనకర్తగా.. వలస వాసుల వరాల తల్లిగా విరాజిల్లుతున్న నర్రవాడ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 27 వరకు జరగనున్నాయి. ఏటా జ్యేష్ట మాసంలో వచ్చే పౌర్ణమి దాటిన మొదటి ఆదివారం నుంచి గురువారం వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు హాజరవుతారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవదాయ శాఖ అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.**

వెంగమాంబ చరిత్ర

దుత్తలూరు మండలం నర్రవాడ పంచాయతీ మజరా గ్రామమైన వడ్డిపాళెం వాస్తవ్యులైన పచ్చవ వెంగమనాయుడు, సాయమ్మ దంపతులకు కుల దైవమైన రేణుకాదేవి అనుగ్రహంతో వెంగమాంబ జన్మించింది. వెంగమాంబకు చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతన ఉండేది. వెంగమాంబకు నర్రవాడకు చెందిన వేమూరి గురవయ్యతో తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వివాహానంతరం భర్తకు అనుకూలంగా ఉంటూ ఆదర్శ దంపతులుగా ఉండేవారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడేవారు. అభాగ్యులను ఆదుకుంటూ ఆదర్శ గృహిణిగా నిలిచారు. అగ్రవర్ణాలు దళితులను మంచినీటి బావుల వద్దకు రాకూడదనే సమయంలో ఈమె నీటిని చేది దళితులకు అందించేవారు. వారి కోసం బావిని కూడా తవ్వారు.

ఇప్పటికీ ఆ బావిని వేమూరి వారి బావిగా పిలుస్తున్నారు. ఒక రోజు ఆమె భర్త గురవయ్యనాయుడు పశువులను మేపేందుకు గ్రామ సమీపంలోని అడవికి వెళ్లారు. దీన్నే దొడ్డకొండ అంటారు. అదే సమయాన వెంగమాంబ స్నేహితులతో కలిసి గడ్డికోసం అడవికి వెళ్లారు. ఇంతలో అకస్మాత్తుగా దొంగలు వచ్చి వెంగమాంబ, స్నేహితులను అటకాయించారు. దీంతో బిగ్గరగా కేకలు వేశారు. అడవిలో ఉన్న గురవయ్య ఒక్క ఉదుటున అక్కడికి చేరుకుని దొంగలతో తలపడ్డారు. దొంగలందర్నీ హతమార్చగా ఒక దొంగ చాటుగా ఈటెతో గురవయ్య గుండెకు విసిరాడు. దీంతో గురవయ్యకు తీవ్రగాయమై రక్తస్రావమై స్పృహ కోల్పోయారు. మూడు రోజుల పాటు భార్య వెంగమాంబ, గ్రామస్తులు ఎన్ని సపర్యలు చేసినా స్పృహలోకి రాలేదు.

దీంతో వెంగమాంబ తన భర్త మరణించకముందే ముత్తయిదువుగా అగ్నిగుండ ప్రవేశం చేయాలని నిర్ణయించుకొని తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించారు. నర్రవాడ గ్రామంలోని మధ్యభాగాన అందరూ చూస్తుండగానే అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఆమె అగ్నిగుండ ప్రవేశం చేసిన తెల్లవారి అక్కడ వెంగమాంబ మంగళసూత్రాలు, పైటకొంగు కాలకుండా గ్రామస్తులకు కనిపించాయి. అనంతరం వెంగమాంబ తన స్నేహితురాలైన తుమ్మల పెదవెంగమ్మ, వెంగమాంబ బావగారైన ముసలయ్యనాయుడికి కల్లో కనిపించి తనకో దేవాలయాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం వెంగమాంబకు దేవాలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఏటా అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

అమ్మ పెట్టుబడితో వ్యాపారంలో అధిక ఆదాయాలు

వెంగమాంబ పేరంటాలు దేవస్థానం తరఫున అమ్మవారి నగదును భక్తులకు అందజేస్తారు. భక్తులు రూ.100 చెల్లిస్తే అమ్మవారి నగదును చిల్లర రూపంలో రూ.80 అందజేస్తారు. ఈ నగదును వ్యాపార పెట్టుబడిలో కలపగా అధిక ఆదాయాలు వస్తాయనేది భక్తుల నమ్మకం. ఈ విధంగా అధిక ఆదాయాలు పొందిన భక్తులు అమ్మవారి దేవస్థాన అభివృద్ధికి తమ వంతు కానుకలను అందిస్తున్నారు. అమ్మవారి పేరుతో పలు జిల్లాలు, రాష్ట్రాల్లో వ్యాపార సంస్థలు, హోటళ్లు నడుస్తున్నాయి.

దేవస్థానానికి చేరుకునేదిలా..

దుత్తలూరు మండలం నర్రవాడలో దేవస్థానం ఉంది. ఇక్కడికి చేరుకోవాలంటే నెల్లూరు నుంచి దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గంలో నర్రవాడలో దిగాలి. ఒంగోలు నుంచి కందుకూరు మీదుగా దుత్తలూరు వెళ్లే మార్గాన, కడప నుంచి బద్వేలు, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గాన, పోరుమామిళ్ల నుంచి సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు మార్గాన నర్రవాడకు చేరుకోవాలి.

బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు

ఐదు రోజుల పాటు జరిగే అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23న నిలుపు కార్యక్రమంతో ప్రారంభంకానున్నాయి. అదే రోజున సంతానం లేని మహిళలు అమ్మవారి ముందు వరపడతారు. 24న వెంగమాంబ, గురవయ్య రథోత్సవం, సంతానం లేనివారు వరపడతారు. 25న రథోత్సవం, 26న ఉదయం వెంగమాంబ, గురవయ్య కల్యాణోత్సవం, పసుపు, కుంకుమ ఉత్స వం, రాత్రికి ప్రదానోత్సవం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాల్లో చివరి రోజైన 27న పొంగళ్లు, ఎడ్ల బండలాగుడు పందేలు, తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సారి బ్రహ్మోత్సవాలు జరిగే అన్ని రోజుల్లో అన్నదా న, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# రాశిఫలాలు




**మేషం**

వ్యాపారంలో విశేషలాభాన్ని ఆర్జిస్తారు. మంచివారితో స్నేహం చేస్తారు. అంతటా సుఖమే లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. బంధు, మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఒక ముఖ్యమైన సమాచారాన్ని సేకరిస్తారు. నూతన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం**

ఆకస్మిక ధననష్టం పట్ల జాగ్రత్త అవసరం. కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. స్వల్ప అనారోగ్యబాధలు ఉంటాయి. వృధాప్రయాణాలు చేస్తారు. స్థానచలన సూచనలు ఉన్నాయి. సన్నిహితులతో విరోధం ఏర్పడకుండా మెలగడం మంచిది.

**మిథునం**

వ్యవసాయరంగంలోని వారికి లాభదాయకంగా ఉంటుంది. తొందరపాటువల్ల ప్రయత్నకార్యాలు చెడిపోతాయి. చెడును కోరేవారికి దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక భయం, ఆందోళన ఆవహిస్తాయి. శారీరకంగా బలహీనం ఏర్పడుతుంది.

**కర్కాటకం**

ప్రయత్న కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. బంధు మిత్రులతో జాగ్రత్తగా మెలగడం మంచిది. ఆకస్మిక కలహాలకు అవకాశం ఉంటుంది. ధననష్టాన్ని అధిగమించడానికి రుణప్రయత్నం చేస్తారు. కుటుంబ విషయాల్లో మార్పులు ఉంటాయి.

**సింహం**

తలచిన కార్యాలన్నీ విజయవంతంగా పూర్తి చేసుకోగలుగుతారు. బంధు, మిత్రుల మర్యాద మన్ననలను పొందుతారు. అనారోగ్యబాధలుండవు. సహ ఉద్యోగులకు సహకరించే అవకాశం లభిస్తుంది. మీ ఆలోచనలు ప్రణాళికాబద్ధంగా ఉంటాయి. అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి.

**కన్య**

శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందంగా ఉంటారు. ప్రయత్నకార్యాలన్నింటిలో సఫలీకృతులవుతారు. కీర్తి, ప్రతిష్ఠలు అధికమవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు.

**తుల**

ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరాస్తుల విషయంలో మిక్కిలి జాగ్రత్త అవసరం. పక్కదోవ పట్టించేవారి మాటలు వినరాదు. క్రీడాకారులు, రాజకీయరంగాల్లోని వారికి మానసిక ఆందోళన తప్పదు. నూతన కార్యాలు వాయిదావేసుకోవడం మంచిది.

**వృశ్చికం**

ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక భయాందోళనలు దూరమవుతాయి. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి లోపిస్తుంది. బంధు, మిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. రహస్య శత్రుబాధలు ఉండే అవకాశం ఉంది.

**ధనుస్సు**

శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. శుభవార్తలు వింటారు. బంధు, మిత్రులతో కలిసి విందులు, వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభాన్ని పొందుతారు. నూతన వస్తు, ఆభరణాలను ఖరీదు చేస్తారు. ముఖ్యమైన కార్యాలు పూర్తవుతాయి.

**మకరం**

అనారోగ్య బాధలు అధికమవుతాయి. అకారణంగా కలహాలు ఏర్పడే అవకాశాలు ఉంటాయి. అనవసర భయానికి లోనవుతారు. విద్యార్థులు చంచలంగా ప్రవర్తిస్తారు. వ్యాపారరంగంలోనివారు జాగ్రత్తగా ఉండటం మంచిది. స్త్రీలు పిల్లలపట్ల మిక్కిలి శ్రద్ధ వహిస్తారు.

**కుంభం**

అపకీర్తి రాకుండా జాగ్రత్త పడటం మంచిది. మనోల్లాసాన్ని పొందుతారు. సోదరులతో వైరం ఏర్పడకుండా మెలగాలి. తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఆలస్యంగా తొలగిపోతాయి. నూతన వ్యక్తుల జోలికి వెళ్లకూడదు.

**మీనం**

అకాల భోజనాదుల వల్ల అనారోగ్యం ఏర్పడుతుంది. పిల్లలపట్ల ఎక్కువ పట్టుదలతో ఉండటం అంత మంచిదికాదు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. మనోద్వేగానికి గురవుతారు. కోపాన్ని తగ్గించుకోవడం అన్నివిధాలా శ్రేయస్కరం. కొత్త పనులు ప్రారంభిచకూడదు.

# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి – హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత – పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యెపర్ థ్కెరాయిడిజం అన్ని రకాల హైపర్ థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్యెపోథ్కెరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళు మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.





# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉ

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

# ఒంట్లో వేడిని తగ్గించే చిట్కాలు ఏంటో తెలుసా..?

హైదరాబాద్: వేసవి కాలంలో సాధారణంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఈ ఎండలవల్ల శరీర ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీనివల్ల ఒళ్లు అలసిపోయి నీరసం ఆవహిస్తుంది. మరి ఈ పరిస్థితి రావద్దంటే శరీర ఉష్ణోగ్రతలు పెరుగకుండా చూసుకోవాలి. కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా శరీర ఉష్ణోగ్రతలను తగ్గించుకోవచ్చు. మరి ఆ చిట్కాలు ఏంటో ఒకసారి చూద్దామా..?

ఒంటికి వేడిచేసే ఆహార పదార్థాలైన పుల్లటి పండ్లు, బీట్‌రూట్‌లు, క్యారెట్‌లను వేసవిలో ఎక్కువగా తినకూడదు. దానిమ్మ పండులో శరీరంలో వేడిని తగ్గించే లక్షణం ఉంది. రెండుమూడు రోజులకు ఒకసారైనా దానిమ్మ గింజలు తినడం లేదా దానిమ్మ రసం తాగడంవల్ల శరీరం చల్లగా ఉంటుంది. నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా కూడా శరీరం చల్లబడుతుంది. రోజూ ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దు తిరుగుడు నూనెతో శరీరానికి మర్ధన చేసుకుని స్నానం చేయడంవల్ల శరీరం చల్లబడుతుంది. రోజూ రెండు కప్పులు తాటి బెల్లం కలిపిన నీళ్లను తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు. క్రమం తప్పకుండా ఎర్ర మందారం టీ తాగడంవల్ల శరీర ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.



# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్దకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చుట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.

# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముల్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఘి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముల్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముల్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఘి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముల్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముల్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలలు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..

విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక- సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# విస్తరిస్తున్న డ్రోన్ సేద్యం.. కూలీల కొరతతో వ్యవసాయంలో కొత్తపుంతలు



వ్యవసాయంలో 20 ఏండ్ల క్రితం వరి కోత మిషన్లను వినియోగించినప్పుడు అనేక మంది పెదవి విరిచారు. ఇప్పుడు వరికోత మిషన్ లేకుండా వరి పంట లేని పరిస్థితి వచ్చింది. అదే విధంగా రెండు, మూడేళ్ల క్రితం వ్యవసాయ రంగంలోకి పురుగుమందుల పిచికారీ కోసం ప్రవేశించిన డ్రోన్ వినియోగం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. గతేడాది హనుమకొండ జిల్లాలో ఈ డ్రోన్లు ఒకరిద్దరు రైతుల వద్దే ఉండగా ఇప్పుడు కూలీల కొరతను అధిగమించేందుకు రైతులు డ్రోన్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో జిల్లాలో ఇప్పుడు డ్రోన్ల సంఖ్య 11కు చేరింది. అనేక గ్రామాల్లో రైతులు మక్క ఇతర పంటల్లో డ్రోన్ల సహాయంతో పురుగు మందులు పిచికారీ చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా డ్రోన్ల వినియోగంపై అవగాహన పెంచేందుకు ఇటు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. దీంతో డ్రోన్లు కొనుగోలు చేసే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కొందరు ఔత్సాహిక దళిత రైతులు కూడా దళితబంధు పథకంలో డ్రోన్లను కొనుగోలు చేసి, కిరాయికి నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. డ్రోన్‌ను వినియోగించి పురుగు మందులు పిచికారీ చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు కనిపించడంతో దీన్ని వాడేందుకు ఎక్కువగా మొగ్గ చూపుతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో ఎకరాలకు డ్రోన్ ద్వారా మందును పిచికారీ చేయవచ్చు. అంతేకాకుండా పురుగు మందు సైతం ఆదా అవుతుంది. డ్రోన్ సాయంతో రోజుకు 16 నుంచి 20 ఎకరాల వరకు పిచికారీ చేయవచ్చు. పెట్టుబడి ఖర్చు కొంత మేర తగ్గుతుంది.

కేవలం పురుగుమందు పిచికారీ మాత్రమే కాకుండా పంటలో తెగుళ్లను కూడా డ్రోన్‌లో అమర్చిన ప్రత్యేక కెమెరా గుర్తిస్తుంది. పంట దిగుబడి అంచనాలను కూడా వేసుకోవచ్చు. డ్రోన్‌తో పిచికారీ చేస్తే పురుగు మందు కూడా పంట పొలంలో అంతటా ఒకే రీతిన పడుతుంది. పది మంది రైతులు చేసే పనిని డ్రోన్‌తో చేయవచ్చు. పురుగుమందులను పిచికారీ చేసే సందర్భాల్లో అస్వస్థతకు గురై చనిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ సమస్యకు డ్రోన్‌తో పరిష్కారం దొరుకుతుంది. గతంలో కంటే ఇప్పుడు డ్రోన్లలో అనేక మార్పులు తెచ్చారు. పైలెట్ కంట్రోలర్, రెక్కలు, చార్జర్, బ్యాటరీ సామర్థ్యం, అధునాతన కెమెరాలు, నాజిల్స్, మెమొరీ కార్డులు లేటెస్ట్ వెర్షన్లవి అమర్చుతున్నారు. అంతకు ముందు పొలం సమీపంలో ఉండే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద బ్యాటరీలను చార్జింగ్ చేసేకునే వారు. ఇప్పుడు మినీ జనరేటర్లను వినియోగిస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం కూడా జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) సహకారంతో ఆగ్రోస్ కేంద్రాల్లో డ్రోన్లను అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నది. ఇదే జరిగితే రైతులకు డ్రోన్లు మరింతగా అందుబాటులోకి రానున్నాయి.

దూర భారం తగ్గుతుంది

మొదట్లో మాకు మాత్రమే డ్రోన్ ఉండేది. ఇప్పుడు అనేక మంది డ్రోన్లను కొనుగోలు చేసి పురుగుమందుల పిచికారీకి వినియోగిస్తున్నారు. దీని వల్ల మాకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది. ఎక్కువ మొత్తంలో డ్రోన్లు ఉండడం వల్ల మాకు కొంత మేరకు ఒత్తిడి తగ్గింది. డ్రోన్లు పెరుగుతున్న కొద్దీ రైతుల్లో అవగాహన కూడా పెరుగుతోంది. ఇప్పుడు బ్యాటిరీ చార్జింగ్‌కు కూడా ఇబ్బందులు లేకుండా చిన్న జనరేటర్‌ను వెంట తీసుకు వెళ్తున్నాం.

డ్రోన్‌తో పిచికారీ చేయిస్తున్న .. నేను ఐదెకరాల్లో వరి పొలం సాగు చేస్తున్నా. అవసరం ఉన్నప్పుడు పురుగు మందులను పిచికారీ చేయడం ఇబ్బందిగా మారింది. కూలీలు సరైన సమయంలో దొరకడం లేదు. దీంతో డ్రోన్‌తో మందులు పిచికారీ చేయిస్తున్నా. దీని వల్ల సమయం ఆదాతో పాటు, తక్కువ మందు పడుతుంది. మాకు అందుబాటులో డ్రోన్ ఉంది. ఫోన్ చేయగానే నేను పొలం వద్ద లేకున్నా మందులు పంపిస్తే చాలు వాళ్లే వచ్చి పిచికారీ చేసి పోతారు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.